విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 23-10-2025 | సంపుటి : 11 | సంచిక : 251 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# పెట్టుబడుల లక్ష్యంగా చంద్రబాబు సమావేశాలు

**తొలిరోజు పలు రంగాల ప్రముఖులతో చర్చలు**

**ప్రధాని మోడీ చొరవతో దేశంలో విప్లవాత్మక మార్పులు**

**చంద్రబాబుకు ప్రవాసుల ఘనస్వాగతం**



అమరావతి,అక్టోబర్22(దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ రంగాలకు చెందిన సంస్థలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చంద్రబాబు చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను చంద్రబాబు వారికి వివరించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈలో తన తొలిరోజు పర్యటనను బుధవారం ప్రారంభించారు. దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబీలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సీఎం అన్నారు. భారతదేశం బ్రాండ్‌ను.. ప్రధాని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రధాని మోదీ పర్యటించినన్ని దేశాలు మరే ఇతర ప్రధాని పర్యటించలేదని చెప్పారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం – పెట్టుబడులు పెరగడానికి ప్రధాని కృషే కారణమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న 1054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. యూఏఈలోని వివిధ దేశాలకు చెందిన సావరిన్ ఫండ్స్ నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశంపై ప్రత్యేకంగా చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని సీఎం వెల్లడించారు. యూఏఈలో ఉన్న తెలుగు వారికి ఇండియన్ ఎంబసీ సహకారం అందించే అంశంపై భేటీలో చర్చ జరిగింది. ఆయా దేశాల్లో ఉన్న 4.08 లక్షల మంది తెలుగు ప్రజలకు అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే యూఏఇ పర్యటనపై బయలుదేరిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం దుబాయ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో సీఎంకు ఘనస్వాగతం లభించింది. స్థానిక భారతీయ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, తెలుగుదేశం పార్టీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ, దుబాయ్ నగర శాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వేశరరావు, ముక్కు తులసి కుమార్, తెలుగు సంఘం అధ్యక్షుడు మసీయోద్దీన్, ఇతర అధికారులు సీఎంకు స్వాగతం పలికారు. చంద్రబాబును ఆహ్వానించేందుకు ప్రవాసాంధ్ర మహిళలు కూడా పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. యూఏఈలో సీఎం మూడు రోజులపాటు పర్యటించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ప్రవాసీయులు భారీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పాల్గొనడానికి అన్ని గల్ఫ్ దేశాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు దుబాయ్‌కు బయలుదేరుతున్నారు. ప్రవాసీయుల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రవాసాంధ్ర భరోసా అనే వినూత్న బీమా పథకాన్ని దుబాయ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ పథకం వల్ల ఆపదలో ఉన్న ప్రవాసీయులకు, వారి కుటుంబాలకు పెద్ద ఊరట లభిస్తుందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాధాకృష్ణ పేర్కొన్నారు.

# ప్రసూతి సమయంలో వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



విజయవాడ, అక్టోబర్ 22: ఆధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్న తరుణంలో ప్రసూతి సమయంలో అందించే సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు ఇందుకు సంబంధించిన సేవలపై అనుభవజ్ఞులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్నం విజయవాడలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కాకినాడ జిల్లా కలెక్టర్, పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ తో పవన్ కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలుకి చెందిన దొండపాటి శ్రీదుర్గ.. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డను ప్రసవించిన అనంతరం అపస్మారక స్థితికి చేరుకోవడం, కాకినాడ ఆసుపత్రికి తరలించగా మృతిచెందారు. ఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రసూతి సమయంలో వైద్య సేవల విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యంగా ఉండకూడదని, అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గర్భిణులకు వైద్యం నుంచి ప్రసవం వరకూ, అనంతర వైద్యం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సక్రమంగా అందాలని చెప్పారు.

# అత్యాచారలకు పాల్పడితే కఠిన శిక్షలు

**మహిళల జోలికి వస్తే ఉక్కుపాదంతో అణచివేస్తాం**

**గురుకుల పాఠశాల విద్యార్థిని ఘటనపై లోకేశ్**



అమరావతి,అక్టోబర్22: అత్యాచార ఘటనలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని కాకినాడ జిల్లా తుని గురుకుల పాఠశాలలో మైనర్ బాలికపై అత్యాచారయత్నం ఘటనపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. తుని రూరల్ గురుకుల పాఠశాల విద్యార్థినిపై తాటిక నారాయణరావు అనే కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడినట్లు తెలుసుకొని షాక్‌కు గురయ్యానని తెలిపారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే పోలీసులు అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు.

# ఐదేండ్లలో మెడికల్ కాలేజీ నిర్మాణం జరగలేదు

**పీపీపీ మోడల్‌లోనే కాలేజీల నిర్మాణాలు**

**: మంత్రి సత్యకుమార్ యాదవ్**



అమరావతి, అక్టోబర్22: మెడికల్ కళాశాలల నిర్మాణం పీపీపీ మోడల్‌లోనే జరుగుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్‌ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. ఐదు వేలకోట్లు పనులకు ఐదు వందలకోట్ల పనులు చేశారన్నారు. పులివెందులలో మాత్రమే జగన్.. మెడికల్ కళాశాలను పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో పది మెడికల్ కళాశాలలు పీపీపీ విధానంలో పూర్తి చేస్తామని ప్రకటించారు. జగన్ బెదిరింపులకు ఎవరూ తగ్గేది లేదన్నారు. ఆయన వచ్చి కట్టే వరకు విద్యార్థులు నష్టపోయారని.. అయినా జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. వైసీపీ వచ్చేది లేదు.. చచ్చేది లేదంటూ వ్యాఖ్యలు చేశారు. పది మెడికల్ కళాశాలు పూర్తి అయితే డెబ్బై శాతం పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. యాజమాన్య హక్కులు, నిర్వహణ మొత్తం ప్రభుత్వం చేతిలోనే ఉంటాయని వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే నేడు పీపీపీ విధానంలో తాము నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేయకుండా గాడిదలను కాశారా అంటూ ఫైర్ అయ్యారు. ఇంకా అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారని మంత్రి మండిపడ్డారు. ఉద్దానం విషయంలో కూడా రాద్ధాంతం చేస్తున్నారని.. ఇలా చేస్తే 11 సీట్లు కూడా ఈసారి రావన్నారు. ప్రజలు చిత్తుగా ఓడించారని జగన్ కక్ష కట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జరగకుండా అడ్డు పడుతున్నారన్నారు. అన్ని విషయాలు ప్రజలు గమనిస్తున్నారని.. వాళ్లకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్టీఆర్ వైద్య సేవలపై చర్చిస్తున్నామని.. అన్నీ సర్దుకుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం..

## అప్రమత్తంగా ఉండండి: ఏపీ డిప్యూటీ సీఎం

విజయవాడ, అక్టోబర్ 22: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవనున్నాయి. ఈ క్రమంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారుల్ని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలన్నారు. ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖలు చేపట్టే సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేటప్పుడు పంచాయతీరాజ్ సిబ్బంది కూడా పాలుపంచుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాల్లో డ్రైనేజీలు, కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయిన పక్షంలో వాటిని తక్షణమే తొలగించాలని పవన్ సూచించారు. ఆకస్మిక వరదల హెచ్చరికలు ఉన్న జిల్లాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తన కార్యాలయ సిబ్బందికి పవన్ దిశానిర్దేశం చేశారు.




# కూటమి వచ్చాక పెట్టుబడుల వెల్లువ

**5వరకు ఇళ్లకు దరఖాస్తులకు అవకాశం**

**గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి**

అమరావతి,అక్టోబర్22: కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి రూ.7.65 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7.28 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లు తెలిపారు. అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అర్బన్ ప్రాంతాల్లో వచ్చే నెల 5 వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కోసం సర్వే చేపడుతున్నాం. పట్టణాల్లో ఇళ్లు లేని పేదలు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 'ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని సర్వేలో తేలింది. ఇప్రభుత్వంలో ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనడంలో తప్పులేదు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు రాతలు రాస్తున్నాయి.

# వాయుగుండంపై ఏపీ సర్కారు అలర్ట్



అమరావతి, అక్టోబర్ 22(బంగాళాఖాతంలోని తీవ్ర అల్పపీడనం రాబోయే 12 గంటల్లోవు వాయుగుండంగా బలపడనున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాల వైపు కదులుతూ ఆ తదుపరి 12 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో అతిభారీ వర్షాల నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో హోం మంత్రి అనిత బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదని సూచించారు. సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలిస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వాతావరణ పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని అధికారులకు తెలియజేశారు. సహాయం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హోంమంత్రి అనిత వినతి చేశారు.

# సంపాదకీయం

గురువారం 23-10-2025

## అమెరికాలో నో కింగ్స్ ఉద్యమం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనపై ఏడాది తిరగకుండానే అమెరికాన్లు తిరుగుబాటు షురూ చేశారు. 2025, జనవరి 20న ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మొదటి రోజు నుంచే సంచలన నిర్ణయాలు. అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్లు జారీ చేస్తూ అందరిలో భయం సృష్టించారు. రోజురోజుకూ తన పరిధిని మించి నిర్ణయాలతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు నిత్యం భయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా వ్యతిరేక శక్తులు పెరుగుతున్నాయి. తన నిర్ణయమే ఫైనల్ అన్నట్లు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇదే తరుణంలో ట్రంప్ వేధింపులతో విసిగిపోయిన అమెరికన్లు ట్రంప్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టారు. అక్టోబర్ 18న అమెరికా అంతటా, అలాగే మిత్ర దేశాల్లోనూ 'నో కింగ్స్' పేరుతో భారీ నిరసనలు జరిగాయి. ఇది కేవలం రాజకీయ కార్యక్రమం కాదు.. రాజ్యాధికారానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఉద్యమంగా నిరసనకారులు పేర్కొంటున్నారు. దాదాపు 2,700 నగరాల్లో ఆందోళనలు జరగడం అమెరికా అధ్యక్షుడిపై వ్యతిరేకతకు అద్దం పడుతోంది. ఇందులో సుమారు 70 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఈ ఉద్యమానికి ప్రేరణ.. 2016లో ప్రారంభమైన 'ఇండివైజబుల్' అనే సంస్థ నుండి వచ్చింది, ఇది మొదట ట్రంప్ అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడింది. ఇప్పుడు, వేలాది సంస్థలు కలిసి ఈ ఉద్యమానికి దిశానిర్దేశం చేస్తున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, టీచర్స్ ఫెడరేషన్, మూవ్ ఆన్ వంటి సంస్థలు ఇందుకు తోడ్పడుతున్నాయి.తాజాగా ఉద్యమకారులు.. ఒక కొత్త సూత్రాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కనీసం 3.5 శాతం ప్రజలు స్థిరంగా వీధుల్లోకి దిగితే ప్రభుత్వం మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇది ఎరికా చెనోవెత్, మారియా స్టీఫెన్ వంటి రాజకీయ శాస్త్రవేత్తల పరిశోధన ఆధారంగా రూపొందించారు. ఈ సిద్ధాంతం ఉద్యమానికి శాస్త్రీయ చట్టబద్ధతను ఇచ్చినా, దానికీ పరిమితులు ఉన్నట్టు నిపుణులు కూడా సూచిస్తున్నారు.ప్రజలు, స్వతంత్ర సంస్థలు ట్రంప్‌పై అనేక ఆరోపణలు చేస్తున్నారు. పాలనా తీరుపై అభ్యంతరాలు చెబుతున్నారు. వలసదారుల నిర్బంధం, బహిష్కరణను వ్యతిరేకిస్తున్నారు. రాజ్యాంగ సంస్థలపై ఆధిపత్యం చెలాయించడాన్ని నిరసిస్తున్నారు. నేషనల్ గార్డ్సును నగరాలకు నియమించడాన్ని తప్పు పడుతున్నారు. ప్రజా ధనాన్ని తన సొంత అవసరాలకు వాడుకోవడంపై మండిపడుతున్నారు. కోర్టుల తీర్పులను లెక్కచేయకపోవడంపైనా జనాగ్రహం పెల్లుబిగుస్తోంది. పెట్టుబడిదారుల అనుకూల ఆర్థిక విధానాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నట్లు అమెరికన్లు భావిస్తున్నారు. ఈ చర్యల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కుదేలవడంతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వినియోగదారులపై విపరీతమైన భారం పడుతోంఇక నిరసనలపై ట్రంప్ స్పందిస్తూ.. 'వాళ్లు నన్ను రాజు అంటున్నారు, కానీ నేను కాను' అని ట్రంప్ వ్యాఖ్యానించినప్పటికీ, ఆయన స్వయంగా షేర్ చేసిన ఏఐ వీడియో ప్రపంచవ్యాప్తంగా విమర్శలకు దారితీసింది. ఆ వీడియోలో ఆయనను రాజుగా చూపిస్తూ నిరసనకారులపై దూషణ చేయడంపై జనం మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో ద్వారా అధ్యక్షుడి భాషను కాకుండా, అహంకారంగా ప్రజలు భావిస్తున్నారు.ట్రంప్ పెట్టిన ప్రారంభ హెచ్చరిక రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై సైకాలజికల్ ప్రెజర్ సృష్టించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్‌కు అత్యాధునిక దాడి సామర్థ్యమున్న క్షిపణులు అందిస్తామని చెప్పడం ద్వారా అమెరికా మళ్లీ విధేయత చూపించే ప్రయత్నం చేసింది. అయితే ఆ ప్రకటన తర్వాత మాస్కో నుంచి తీవ్రమైన హెచ్చరికలు వచ్చాయి. "ఉక్రెయిన్కు క్షిపణులు ఇస్తే, రష్యా?అమెరికా సంబంధాలకు తిరిగిపోని నష్టం జరుగుతుంది" అని పుతిన్ స్పష్టంగా వార్నింగ్ ఇచ్చాడు. దెబ్బకు ట్రంప్ వెనక్కు తగ్గారు. ఓవల్ ఆఫీసులో ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్?కతో సమావేశమైతో మహాక్ క్షిపణుల అంశంపై మాట్లాడారు. జెలెన్స్?క, "అవి లభిస్తే పుతిన్ శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకుంటాడు" అని అభిప్రాయపడ్డారని అమెరికా మీడియా పేర్కొంది. కానీ ట్రంప్ మాత్రం "ప్రస్తుత సమయంలో అమెరికా నిల్వలను తగ్గించలేను. నా ప్రాధాన్యం యుద్ధాన్ని ముగించడం'' అని స్పష్టంగా చెప్పారని సమాచారం. ఈ అభిప్రాయం ఆయన కొత్త విధానంగా భావిస్తున్నారు.పుతిన్‌తో జరిగిన ఇటీవల భేటీ కూడా ఈ మార్పుకు కారణమని వాస్తవాలు సూచిస్తున్నాయి. ట్రంప్, రష్యా సహకారం లేకుండా ఉక్రెయిన్ శాంతి సాధ్యం కాదనే నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఆయుధాలు పంపడంపై కాకుండా శాంతి చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. దీని వెనుక మరో అంశం కూడా ఉంది. అమెరికా అంతర్గత రాజకీయ ఒత్తిడి. కాంగ్రెస్‌లో కొందరు సెనేటర్లు యుక్రెయిన్‌కు ఆయుధాలు పంపడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీంతో ట్రంప్ నిర్ణయానికి రాజకీయ మద్దతు కూడా లభిస్తోంది.ట్రంప్ పదే పదే మాట మార్చుతున్నారని విమర్శలు వస్తున్నా, ఆయనకు ఇది ఒక ప్రతిస్పందనాత్మక దౌత్యతంత్రం కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. హెచ్చరికల ద్వారా రష్యాను భయపెట్టే ప్రయత్నం చేస్తూ, చివర్లో వెనక్కు తగ్గడం ద్వారా శాంతి ఆదిపత్యం చూపే వ్యూహం అవుతుందేమో అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఈ యూటర్న్ ఆయన విశ్వసనీయతకు దెబ్బతీస్తోంది. ప్రపంచ నేతగా సామరస్యానికి బదులు అయోమయం సృష్టిస్తున్నారనే విమర్శలు పెరుగుతున్నాయి.'నో కింగ్స్' ఉద్యమం ఒక స్పష్టమైన సందేశం ఇస్తోంది.. వ్యక్తి పూజను వీడి. ఎ దశను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో ప్రజల నిరసన శక్తి తక్షణ ప్రభావం చూపకపోయినా, ఇది ట్రంప్ సామ్రాజ్యాన్ని కూల్చి ఒక చారిత్రాత్మక మలుపు కావచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

# 66వేలపెట్టుబడి.. 660 రూపాయిల ఆదాయం

ముంబై, అక్టోబరు 22, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి. పెట్టిన పెట్టుబడిలో పదో వంతు కూడా వారి చేతికి రావడం లేదు. కనీసం పంటను మార్కెట్‌కు తరలించిన ఖర్చులు కూడా రాకపోవడంతో.. అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడం.. చేతికొచ్చిన ఆ మాత్రం పంటకు రేటు లేకపోవడంతో భారీ నష్టాలను చవిచూస్తున్నారు. మరికొందరు రైతులు.. పంటను కోసి, వాటిని మార్కెట్‌కు తీసుకెళ్లినా ఆ ఖర్చులు కూడా రావడం లేదని.. పంటను కోయకుండా అలాగే పొలాల్లో వదిలేస్తున్నారు.మహారాష్ట్ర రైతు సుదామ్ ఇంగ్లే ఉల్లి సాగు కోసం రూ.66 వేల పెట్టుబడి పెట్టారు. భారీ వర్షాల కారణంగా పంట దెబ్బతినడంతో.. 7.5 క్వింటాళ్ల ఉల్లి పంట మాత్రమే వచ్చింది. ఆ ఉల్లి పంటను మార్కెట్‌కు తరలించగా.. రవాణా ఖర్చులు పోను ఆయనకు కేవలం రూ. 664 మాత్రమే మిగిలాయి. పెట్టుబడి కూడా తిరిగి రాకపోవడంతో ఆవేదన చెందిన సుదామ్ ఇంగ్లే.. మిగిలిన పంటను అమ్మడం కంటే పొలానికి ఎరువుగా మార్చడమే మేలు అని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఎడతెరిపి లేని వర్షాలు, ధరలు భారీగా పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని తీవ్ర హెచ్చరికలు చేశారు. ఈ దయనీయ పరిస్థితి మహారాష్ట్రలోని ఉల్లి, టమోటా, సోయాబీన్ వంటి అనేక పంటలు సాగు చేసే రైతులందరిదీ అని ఈ వార్త తెలియజేస్తోంది. పంట కోసం ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు ఈసారి మిగిలింది కన్నీరేనని తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతోంది. పెట్టుబడి ఖర్చులు కూడా తిరిగి రాకపోగా.. కనీసం మార్కెట్‌కు పంటను తరలించిన రవాణా ఖర్చులూ దక్కని దయనీయ పరిస్థితి మహారాష్ట్ర రైతన్నలను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది.మహారాష్ట్ర పూణే సమీపంలోని పురందర్‌కు చెందిన రైతు సుదామ్ ఇంగ్లే.. తన పొలంలో ఉల్లి సాగు కోసం సుమారు రూ.66 వేల ఖర్చు చేశారు. అయితే ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. అయినప్పటికీ.. కొంత భాగాన్ని కాపాడి దాన్ని బస్తాల్లో నింపి.. రూ.1,500 ఖర్చు చేసి పురందర్ మార్కెట్ యార్డుకు తరలించారు.అక్కడ 7.5 క్వింటాళ్ల ఉల్లిపాయలను విక్రయించగా.. రవాణా, లోడింగ్ ఖర్చులు (రూ. 1,065) పోను ఆయన చేతికి వచ్చింది కేవలం రూ. 664 మాత్రమే. అంటే రూ.66 వేలు ఖర్చు పెడితే కనీసం వెయ్యి రూపాయలు కూడా మిగలలేదు. ఆ రైతు అమ్మిన ఉల్లిపాయలు నష్టం ఆధారంగా కిలోకు రూ. 3, రూ. 2, రూ. 10 చొప్పున అమ్ముడుపోయాయని తెలుస్తోంది.తనకు జరిగిన నష్టాన్ని చూసి సుదామ్ ఇంగ్లే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక ఎకరం భూమి నుంచి వచ్చిన పంట మాత్రమేనని.. తనకు మరో ఒకటిన్నర ఎకరాల్లో ఉల్లి పంట ఉందని పేర్కొన్నారు. దాన్ని మార్కెట్‌కు తీసుకెళ్లి మరింత నష్టపోవడం కంటే.. రోటవేటర్ వేసి పొలానికి ఎరువుగా మార్చేస్తానని చెప్పారు. అమ్మడం కంటే అదే లాభదాయకమని వాపోయారు. తన లాంటి పెద్ద రైతుల పరిస్థితే ఇలా ఉంటే.. అప్పులు చేసి సాగు చేస్తున్న చిన్న రైతులు ఎలా బతకాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతాయని ఆయన హెచ్చరించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు.. పడిపోతున్న ధరలు అన్నదాతల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఉల్లిపాయలు, టమోటాలు, బంగాళాదుంపల నుంచి దానిమ్మ, సీతాఫలం, సోయాబీన్ వరకు దాదాపు ప్రతీ పంట పండించిన రైతుకు ఈ సీజన్‌లో ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెబుతున్నారు. నాసిక్ ప్రాంతంలో ఏకంగా 80 శాతం ఉల్లిపాయ పంట వర్షాల కారణంగా దెబ్బతినగా.. కాపాడిన పంట కూడా నాణ్యత లేకపోవడం వల్ల అతి తక్కువ ధరలకు అమ్ముడవుతోంది. చేతిలో డబ్బు లేకపోవడంతో రైతులు కొనుగోలు శక్తిని కోల్పోయారు. దీంతో గ్రామీణ మార్కెట్లలో దీపావళి కళ పూర్తిగా కరువైంది. నగరాల్లో మాత్రమే దీపావళి వేడుకలు జరుగుతున్నాయని.. పల్లెల్లో దీపం కొనుక్కోవడానికి కూడా డబ్బు లేదని పేర్కొంటున్నారు.రైతులు ప్రభుత్వ విధానాలను కూడా తప్పుబట్టారు. 2023లో ఉల్లి ధరలు పెరిగినప్పుడు కేంద్రం ఎగుమతులను నిషేధించడం వల్ల ఇతర దేశాలు అంతర్జాతీయ మార్కెట్‌ను ఆక్రమించాయని, దీనివల్ల భారతదేశం తమ ఎగుమతి వాటాను కోల్పోయిందని ఆరోపించారు. ధరలు పెరిగినప్పుడు ఎగుమతిని నిషేధించిన ప్రభుత్వం.. మార్కెట్ ధరలు కుప్పకూలినప్పుడు గిట్టుబాటు ధర ఇచ్చి ఉల్లి పంటను కొనుగోలు చేయదా అని ప్రశ్నించారు. వ్యవసాయం అంటే కష్టాల జీవితమేనా అని రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. రైతులు గిట్టుబాటు ధర పొందగలిగితేనే రాష్ట్రంలో నేరాలు తగ్గుతాయని.. నిరుద్యోగ యువత నేరాల వైపు వెళ్లదని రైతు నాయకులు అభిప్రాయపడ్డారు.

## రైల్వే టిక్కెట్ రీ షెడ్యూల్ అవకాశం

హైదరాబాద్, అక్టోబరు 22. దేశంలో ప్రతిరోజూ కోట్లాది మంది ప్రజలు రైలులో ప్రయాణం చేస్తున్నారు. ఈ ప్రయాణికుల కోసం రైల్వే శాఖ వేలాది రైళ్లను నడుపుతోంది. తద్వారా ప్రజలు తక్కువ ఖర్చుతో సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అయితే, కొన్నిసార్లు ప్రయాణం ఫిక్స్ చేసుకున్నాక అనుకోకుండా మీ జర్నీ ప్లాన్ మారుతుంది. అతి కష్టమ్మీద బుక్ చేసుకున్న టికెట్ రద్దు చేసుకుంటే మళ్లీ బుక్ చేసుకోవడం కష్టమే. అందుకే మీరు టిక్కెట్‌ను క్యాన్సిల్ చేసుకోవలసిన అవసరం లేదని రైల్వేశాఖ చెబుతోంది. టికెట్ క్యాన్సిల్ సమస్యను పరిష్కరించడానికి, భారత రైల్వేశాఖ ఇప్పుడు ఒక కొత్త నియమాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, మీ జర్నీ తేదీ మారితే, టికెట్‌ను క్యాన్సిల్ చేయవలసిన అవసరం లేదు. మీరు ఇదివరకు బుక్ చేసుకున్న టికెట్‌తో మరేదైనా తేదీలో ప్రయాణించవచ్చు. అయితే రైల్వేశాఖ ఇందుకోసం కొన్ని షరతులు విధించింది. ఈ కొత్త నియమం ఎలా పని చేస్తుంది, ఎవరికి ప్రయోజనం చేకూరుస్తుందో ఇక్కడ తెలుసుకోండి. టికెట్ బుకింగ్ సిస్టమ్‌లో పెద్ద మార్పులు చేయడానికి భారతీయ రైల్వేశాఖ సిద్ధమవుతోంది. ఇప్పుడు ప్రయాణికులు టికెట్‌ను రద్దు చేయకుండా, వారి ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు. ఉదాహరణకు.. మీరు నవంబర్ 20న రైలు టికెట్ బుక్ చేసుకుంటే, జర్నీని నవంబర్ 22కి వాయిదా వేసుకోవాల్సి వస్తే.. అదే టికెట్‌ను రీషెడ్యూల్ చేయవచ్చు. ఈ సౌకర్యం ఎఖీఊఅ పోర్టల్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకున్న కన్ఫర్మ్ టిక్కెట్‌లకు మాత్రమే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రైల్వే ప్రయాణికులు పాత టికెట్‌ను రద్దు చేసుకుని, కొత్త టికెట్‌ను బుక్ చేసుకుంటున్నారు. తద్వారా టికెట్ క్యాన్సిల్ ఛార్జీలు చెల్లించాలి. కొత్త రూల్ ద్వారా ఈ ఇబ్బంది ఉండదు. కొత్త తేదీలో రైలు ఛార్జీలు ఎక్కువగా ఉంటే, ప్రయాణికుడు పెరిగిన ఛార్జీల వ్యత్యాసాన్ని చెల్లించాలి. ఈ మార్పు ప్రయాణికులకు రైల్వే డిజిటల్ సేవలను మరింత సౌకర్యవంతంగా చేస్తుంది.ఈ కొత్త నియమం ప్రయాణికులకు టికెట్ రద్దు చేయకుండా, వినియోగించుకునేందుకు ఉపశమనం కలిగిస్తుంది. చాలాసార్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణాన్ని వాయిదా వేసుకుంటారు. దీనివల్ల టికెట్‌ను రద్దు చేస్తే 25 శాతం నుండచి 50 శాతం వరకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో మరీ ఆలస్యమైతే ఎలాంటి రీఫండ్ కూడా ఉండదు. ఇకనుంచి రైల్వే ప్రయాణికులు తమ టికెట్‌ను రద్దు చేయకుండా ప్రయాణించాలని యోచిస్తోంది. అందుకు బదులుగా ట్రావెల్ డేట్ అప్‌డేట్ చేసుకుంటే సరిపోతుంది. రైల్వేశాఖ కొత్త రూల్ ద్వారా ప్యాసింజర్స్ సమయం, డబ్బు రెండు ఆదా అవుతాయి. కొత్త తేదీలో అదే సీటు మళ్లీ కన్ఫర్మ్ అవుతుందని కాదు. సీటు లభ్యత ఆధారంగా టికెట్ నెంబర్ మారుతుంది. నివేదికల ప్రకారం, రైలు మిస్ అయిన సందర్భంలో కూడా ప్రయాణికులకు పాక్షిక రీఫండ్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా విడుదల కాలేదు.

## స్వదేశీ మంత్ర సక్సెస్

**87 శాతం మంది చైనా వస్తువులకు 'నో'**

ముంబై, అక్టోబరు 22,ఈ సంవత్సరం దీపావళి భారత ఆర్థిక వ్యవస్థకు ఒక కొత్త వెలుగు ఇచ్చింది. దేశ మార్కెట్లు మునుపటి అమ్మకాల రికార్డులన్నింటినీ బద్దలు కొట్టాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ నివేదిక ప్రకారం.. ఈ పండుగ సీజన్‌లో భారతదేశం రికార్డు స్థాయిలో రూ.6.05 లక్షల కోట్ల వ్యాపారాన్ని సృష్టించింది. ఈ నంబర్ చాలా పెద్దది, ఇది దేశ వ్యాపార చరిత్రలో అతిపెద్ద పండుగ అమ్మకంగా మారింది. ఈ అపూర్వమైన విజయం మార్కెట్లను పునరుజ్జీవింపజేయడమే కాకుండా "ఆత్మనిర్భర్ భారత్" స్ఫూర్తికి అద్భుతమైన విజయం కూడా.అయి పరిశోధన విభాగం నిర్వహించిన ఈ సర్వేలో దేశవ్యాప్తంగా 60 ప్రధాన నగరాలు, అన్ని రాష్ట్ర రాజధానులు, టైర్-2, టైర్-3 నగరాలు ఉన్నాయి.ఈ రికార్డు స్థాయి అమ్మకాల వెనుక ఉన్న అతిపెద్ద శక్తి ఓకల్ ఫర్ లోకల్ అనే చెప్పాలి. అంఎ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓకల్ ఫర్ లోకల్, స్వదేశీ దీపావళి కోసం ఇచ్చిన పిలుపు వ్యాపారులు, వినియోగదారులిద్దరినీ అపూర్వమైన రీతిలో ప్రేరేపించిందని అన్నారు. ప్రధాని విజ్ఞప్తి ప్రజలపై ఎంతగానో ప్రభావం చూపించింది. సర్వేలో పాల్గొన్న 87 శాతం మంది వినియోగదారులు విదేశీ, ముఖ్యంగా చైనీస్ ఉత్పత్తుల కంటే భారతీయ వస్తువులను కొనడానికే ఇష్టపడ్డారు. దీని ప్రత్యక్ష ఫలితంగా, చైనా ఉత్పత్తులకు డిమాండ్ బాగా తగ్గింది. గత సంవత్సరంతో పోలిస్తే భారతదేశంలో తయారైన వస్తువుల అమ్మకాలు 25 శాతం పెరిగాయని వ్యాపారులు స్వయంగా నివేదించారు. ఈ మార్పు కేవలం ఆర్థిక గణాంకాలు మాత్రమే కాదు, మార్కెట్‌ను మార్చిన జాతీయవాదం, స్వదేశీ గర్వం స్పష్టమైన తరంగాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ దీపావళి అమ్మకాలలో అత్యంత ఆసక్తికరమైన, ముఖ్యమైన అంశం ఏమిటంటే.. కార్పొరేట్యేతర వ్యాపారాలుమన సాంప్రదాయ మార్కెట్లు, చిన్న వ్యాపారులు రూ.6.05 లక్షల కోట్ల టర్నోవర్‌లో సుమారు 85 శాతం వాటాను కలిగి ఉన్నారు. ఈ గణాంకాలు భారతీయ రిటైల్ మార్కెట్ నిజమైన బలాన్ని, లోతైన మూలాలకు నిదర్శనం. పెద్ద ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, మాల్స్ ఉన్నప్పటికీ, భారతదేశ సగటు వ్యాపారి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాడని ఇది రుజువు చేస్తోంది. గత సంవత్సరందీపావళిమొత్తం రూ.4.25 లక్షల కోట్ల వాణిజ్యాన్ని సృష్టించింది. ఈ సంవత్సరం 25 శాతం వృద్ధి పొందింది

## 8 ఏళ్ల పాటు ఒంటరి పోరాటం చేసిన శివరంజని

హైదరాబాద్, అక్టోబరు 22, పట్టువదలని విక్రమార్కుడి కథలు మనం చిన్నప్పుడు చదువుకిని ఉంటాం.. కానీ హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు శివరంజని సంతోష్ చేసిన పోరాటం.. దేశ ఆరోగ్య విభాగాన్ని కదిలించింది. సమాజపు ఆరోగ్య పరిరక్షణ కోసం, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం కోసం గళం వినిపించిన ఆమె ప్రయత్నాలు ఫలాన్నిచ్చాయి. ఆమె సాధించిన విజయం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఫుడ్ సేఫ్టీ కమిషనర్లు మరియు లైసెన్స్ అధికారి?లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది: "ఇకపై ఎలాంటి ఫుడ్ ప్రాడక్ట్స్‌పై అనే పదాన్ని వాడకూడదని నిర్దేశించింది. ఇందుకోసం హైదరాబాద్‌కు చెందిన శివరంజని 8ఏళ్లపాటు పోరాటం చేశారు. ఆమె పోరాటం ఫలించి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ ప్రాంతంలో చిన్నపిల్లల క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ శివరంజని. లేబుల్‌తో టెట్రా ప్యాక్‌లలో విక్రయిస్తున్న ఎనర్జీ డ్రింకులు ఆరోగ్యానికి హానికరం అని గుర్తించారు. వాటి విక్రయాలు ఆపేయాలని... పేరు తీసేయాలని ఆమె డిమాండ్ చేస్తూ..వచ్చారు. దీనిపై 8ఏళ్ల పాటు సుదీర్ఘంగా పోరాటం చేశారు. ఎట్టకేలకు అక్టోబర్ 14న అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ వచ్చిన వెంటనే డాక్టర్ శివరంజనీ భావోద్వేగానికి గురయ్యారు. 8 ఏళ్లపాటు తాము ఎంత పోరాటం చేసిందీ తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. "ఇది నాకు చాలా పెద్ద రిలీఫ్‌గా ఉంది. ఇన్నేళ్ళుగా ప్రైవేటు కంపెనీలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయి. అసలు అనేది ప్రాణాలు కాపాడే ఔషధం. దీన్ని తప్పుడు లేబులింగ్, వక్రీకృత మార్కెటింగ్ ద్వారా సంప్రదించి, అసలు దీన్ని తీసుకుంటే ? ముఖ్యంగా పిల్లలకు, పెద్దలకు డయేరియా మరింత ముదిరేలా చేస్తుంది. ఈ అవినీతి మీద పోరాటం ఇప్పుడు ఫలితాన్నిచ్చింద"న్నారు. అధిక చక్కెరవున్న డ్రింక్స్ ను అనే పేరు ద్వారా ప్రజలకు అమ్మడమే కాకుండా, ఔషధాలుగా ప్రచారం చేశారు. "ఒకవైపు మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో 13% మరణాలకు డయేరియా కారణమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేరుతో పిల్లలకు తప్పు సమాచారం ఇచ్చిన వారిని ఎలా క్షమించగలం?" అని డా. శివరంజని ప్రశ్నించారు.ప్రపంచవ్యాప్తంగా అనేది చికిత్స కోసం ఉపయోగించే ప్రత్యేకమైన ఫార్ములా. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ చేసిన ఫార్ములా ప్రకారం లీటర్‌కు 2.6 గ్రాములు సోడియం క్లోరైడ్, 1.5 గ్రాముల పొటాషియం క్లోరైడ్, 2.9 గ్రాముల సోడియం సిట్రేట్, 13.5 గ్రాముల డెక్స్ట్రోస్ ఉండాలి. ఇది డయేరియా వంటి పరిస్థితులలో భద్రతగా శరీరాన్ని రక్షించడానికి, ఒత్తిడిని తగ్గించడానికే కేటాయించారు. శరీరం నీరసించిపోయినప్పుడు.. లవణాలను ఎక్కువుగా కోల్పోయినప్పుడు వైద్యులు దీనిని సిఫారసు చేస్తారు. కానీ ఇదే పేరుతో మార్కెట్‌లో చాలా ఎనర్జీ డ్రింకులు వచ్చేశాయి. పేరుతో ఎనర్జీ డ్రింక్స్, ఇతర తేనె/ఫ్రూట్ బేస్డ్ డ్రింక్స్ అమ్ముతున్నారనే విషయం డాక్టర్ శివరంజని గమనించారు. ఈ డ్రింక్‌లలో చక్కెర అధికంగా ఉండడం, అసలు ాఖీకు అవసరమైన సంతులిత లవణాలు ఉన్నదీ లేదో తెలియదు. కొన్ని ప్యాకెట్ల లీటర్‌కు 120 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర! అలాంటి డ్రింక్‌లు అసలు డీహైడ్రేషన్ ఉన్న చిన్నారులకు మరింత ప్రమాదకరం.ప్రమాదకరమైన చెక్కర పానీయాలన్ని పేరుతో అమ్మకాలు చేయడంపై నేరుగా పోరటానికి దిగారు శివరంజని..!మొదట్లో ఆమె, సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ మోసాన్ని తేల్చుకునే ప్రయత్నం చేశారు. అందరినీ హెచ్చరించారు, "మీరు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టవద్దు." యధేచ్ఛగా కంపెనీలు అని ప్రచారం చేసే ఉత్పత్తులను నిలిపేయాలని కోరారు. రెగ్యులేటరీ అధికారి దగ్గర స్పందన రాలేదు. చివరకు ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించారు. అక్కడ కూడా అనుకున్నంత స్పందన లేదు. 2022లో తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. మొదట కోర్టు ఆమెతోఏకీభవించింది. 2022 ఏప్రిల్‌లో ఫేక్ ఎనర్జీ డ్రింక్స్‌పై ాఖీ ట్యాగ్ వేయడాన్ని నిషేధించింది. కానీ, కొన్ని నెలలకే వెనకడుగు వేసింది. 'ఈ డ్రింక్ చిఊ ప్రమాణాలకు అనుగునమైన ాఖీ కాదు' అనే డిస్క్లెయిమర్‌తో బ్రాండ్‌ను తిరిగి అనుమతించింది. ఫార్మా జెయింట్స్ ఏదో ఒక రూపంలో తనను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న శివరంజనీ పోరాటాన్ని మరింత తీవ్రం చేశారు. ఈసారి కేంద్ర ఆరోగ్యశాఖ బ్రాండ్ ఎనర్జీ డ్రింకులు తయారు చేస్తున్న సంస్థలను పార్టీలను చేస్తూ మరో ఖఎఐ వేశారు. ఆమె పోరాటం ఫలించి అక్టోబర్ 14న తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రమాణాలకు లోబడి లేనటువంటి ఒక్క ఉత్పత్తి కూడా ాఖీ ట్యాగ్ వాడరాదు. పేరు, ట్రేడ్‌మార్క్, బ్రాండ్లలో ఉపయోగించినా నిబంధనలకు విరుద్ధమే. అని ఆదేశాలిచ్చింది. ఇప్పటిదాకా చేపట్టిన డాక్టర్ శివరంజని పోరాటం ద్వారా దేశవ్యాప్తంగా వేల కొలదిగా చిన్నారులకు, వారికి పట్టిన తల్లిదండ్రులకు అండగా నిలిచారు. ఒక్క మహిళ నిరల్లాడిన దీర్ఘకాల పోరాటం భారత ఆరోగ్య రంగాన్ని మారుస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.డాక్టర్ శివరంజని పోరాటం, ఫార్మా కంపెనీలను ఎదుర్కొని ఆమె చూపించిన తెగువ.. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో చారిత్రక స్థానం సంపాదించాయి. ముఖ్యంగా సరైన అవగాహన లేక.. మెడికల్ షాపుల్లో అమ్ముతున్న అధిక చెక్కర కలిగిన ఎనర్జీ డ్రింకులను కొనుగోలు చేస్తూ.. పిల్లల ఆరోగ్యాన్ని చేతులారా చెడగొట్టుకుంటున్నారు

## నక్వీకి వార్నింగ్.

ముంబై, అక్టోబరు 22, పాకిస్తాన్ దేశమే కాదు.. అక్కడి పాలకులుదుర్మార్గులే.ఇదిఅనేక సందర్భాల్లో నిరూపితమైంది. ఇప్పుడు కూడా నిరూపితం అవుతోంది. చివరికి క్రికెట్ జట్టును పర్యవేక్షించే వ్యక్తులు కూడా దుర్మార్గంగానే వ్యవహరిస్తున్నారు. భారత్ మీద విషాన్ని కక్కుతున్నారు. ప్లేయర్లు మాత్రమే కాదు.. బోర్డును పర్యవేక్షించేవారు కూడా ఇలా వ్యవహరించడం పట్ల యావత్ క్రికెట్ ప్రపంచం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఇటీవల ఆసియా కప్ జరిగింది. ఇందులో టీమిండియా ఫైనల్ మ్యాచ్లో పాకిస్తాన్ జట్టుపై అద్భుతమైన విజయం సాధించింది. ట్రోఫీ అందుకునే విషయంలో టీమిండియా నిరసన వ్యక్తం చేసింది. పహల్గాం దాడి, సరిహద్దు వద్ద ఉద్రిక్తతలు వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని టీమిండియా ఏసిసి చీఫ్, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకోవడానికి ఆసక్తిని ప్రదర్శించలేదు. టీమిండియా ప్లేయర్ల నిరసన నేపథ్యంలో ఏసిసి చీఫ్ ఆసియా కప్, మెడల్స్ తన వెంట తీసుకొని పోయారు.నఖ్వీ వ్యవహరిస్తున్న తీరు పట్ల భారత క్రికెట్ మేనేజ్మెంట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆసియా కప్ ఫైనల్ జరిగిన రెండు రోజుల తర్వాత ఏసిసి ఏజీఎం సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు ఏసిసి చీఫ్ కు గట్టి హెచ్చరికలు పంపించింది. ట్రోఫీ సరైన విధానాల్లో పంపించాలని.. లేకపోతే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. కాదు అధికారిక ఈమెయిల్ కూడా సందేశం పంపించింది. అయితే ఇప్పటివరకు ఏసీసీ చీఫ్ నుంచి ఎటువంటి ప్రత్యుత్తరం రాలేదు. దీంతో ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలికి తెలియజేస్తామని ఇప్పటికే భారత క్రికెట్ యాజమాన్యం ప్రకటించింది.

# పతాకస్థాయికి చేరిన ప్రచారం

హైదరాబాద్, అక్టోబరు 22, జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. మరో 20 రోజుల పాటు ఎన్నికల ప్రచారం జరగనుంది. నవంబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఉపఎన్నిక ప్రచార ఘట్టం ముగియనుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఉపఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, నేతలు తమ పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కృషి చేస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్ గెలుపుకు సీఎం రేవంత్ రెడ్డి, సిట్టింగ్ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. వీరిద్దరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది.జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం వేడెక్కింది. ప్రస్తుతం ఈ ఉపఎన్నిక అటు అధికార కాంగ్రెస్‌కు, ఇటు సిట్టింగ్ స్థానం కాపాడుకొని తన బలాన్ని రుజువు చేసుకునేందుకు బీఆర్ఎస్‌కు కీలకం. అయితే, ఇప్పటి వరకు అటు సీఎం రేవంత్ రెడ్డి కానీ, ఇటు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కానీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. అయితే, మరో 20 రోజుల పాటు ఈ ఎన్నికల ప్రచారం సాగనుంది. ఇప్పటికే సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ ఈ ఎన్నికల గెలుపు వ్యూహాలపై పలు దఫాలుగా పార్టీ ముఖ్యులతో సమీక్షలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అటు కాంగ్రెస్ నుండి మంత్రులు రంగంలోకి దిగి ప్రచారంలో తమదైన శైలిలో ముందుకు సాగుతుంటే, ఇటు బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే, ఇప్పటి దాకా తాజా, మాజీ సీఎంల ప్రచార షెడ్యూల్‌పై మాత్రం అటు గాంధీ భవన్ వర్గాలు, ఇటు తెలంగాణ భవన్ వర్గాలు నోరు విప్పడం లేదు.ఇప్పటి దాకా అన్ని పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా దృష్టి పెట్టాయి. బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత అభ్యర్థిగా ఉన్నారు. ఇక కాంగ్రెస్ నుండి నవీన్ యాదవ్, బీజేపీ నుండి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. శాసన సభ షెడ్యూల్ విడుదల నుండి నేటి వరకు అభ్యర్థి ఎంపిక, ప్రచార వ్యూహాలపై మూడు పార్టీలు దృష్టి పెట్టాయి. అభ్యర్థులు ఖరారు కావడంతో పార్టీ నేతలంతా జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బాట పట్టారు.కాంగ్రెస్ నుండి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు ప్రచారంలో పాల్గొన్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. అయితే, ఇప్పటి దాకా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార షెడ్యూల్ మాత్రం ఖరారు కాలేదు. ఎన్నికల ప్రచారం మరో మూడు వారాలు సాగనుండడంతో, చివరి వారం రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉందని హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు.మరోవైపు, గత శాసన సభ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాని పరిస్థితి ఉంది. అయినా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ ఉపఎన్నికలోనూ అదే ఫలితం రావచ్చని కొందరు నేతలు చెపుతుంటే, హైడ్రామా కారణంగా నగర ఓటర్లలో కాంగ్రెస్ పట్ల కొంత విముఖత ఉందని, ఇది ప్రభావం ఈ ఉపఎన్నిక ఫలితంపై చూపవచ్చని మరి కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఒకటి రెండు ప్రచార సభల్లో పాల్గొనవచ్చు లేదా పాల్గొనకపోవచ్చని చెబుతున్నారు. సీఎం ప్రచారం చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ గెలవకపోతే అది రాజకీయంగా ఓ మచ్చగా మిగలవచ్చని, అందుకే ఈ ఉపఎన్నిక ప్రచారానికి దూరంగా ఉండవచ్చని చెబుతున్నారు. అయితే, ఇప్పటి వరకు అలాంటి సంకేతాలు ఏవీ సీఎం నుండి రాలేదన్నది ఆయన సన్నిహితుల మాట.ఇప్పటి దాకా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో అటు కేటీఆర్, ఇటు హరీశ్ రావులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారే మాజీ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు. అయితే, ఈ ఉపఎన్నికల ప్రచారంలో కేసీఆర్ అసలు పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది. సాధారణ ఎన్నికల్లో సైతం కేసీఆర్ చివరి నిమిషంలోనే ప్రచారంలో పాల్గొనడం జరుగుతూ ఉండేది. అయితే, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో సైతం కేసీఆర్ ప్రచారంలో పాల్గొనలేదు. ఆ ఎన్నికల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నేత పద్మారావ్ గౌడ్‌లే ప్రచారం నిర్వహించారు. ఆ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్ విజయం సాధించారు. అయితే, ఇటీవలి పార్టీలో జరిగిన పరిణామాలు, అటు ప్రభుత్వ విచారణలు, ఆరోపణల నేపథ్యంలో కేసీఆర్ ఉపఎన్నిక ప్రచార బరిలో దిగుతారా, లేదా అన్న చర్చ సాగుతోంది. అయితే, పార్టీ ముఖ్యనేతలు మాత్రం ఒకటి రెండు ప్రచార సభలు లేదా రోడ్ షోలు నిర్వహించాలని పార్టీ అధినేతను కోరినట్లు సమాచారం. ఇప్పటి దాకా ఈ విషయంలో కేసీఆర్ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ బలంగా తయారవడానికి బీజేపీ ఎన్నో ఏళ్ల నుండి కృషి చేస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో తన బలాన్ని పెంచుకోవాలన్నది ఆ పార్టీ వ్యూహం. అందుకు వేదికగా జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో తన సత్తా చాటేందుకు కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఆ పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాంచందర్ రావుకు ఇది తొలి పరీక్ష. ఈ ఉపఎన్నికలో సత్తా చాటాలని ఆయన భావిస్తున్నారు. అంతే కాకుండా, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జూబ్లీ హిల్స్ ఉండడంతో అక్కడి నుండి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి సైతం ఈ స్థానంలో కమలం పార్టీ వికసించాలని కోరుకుంటున్నారు. గతంలో ఇక్కడి నుండే పోటీ చేసి ఓడిపోయిన దీపక్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు బాట పట్టాలని, తద్వారా రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయం అని చాటేందుకు కమలం నేతలు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఈ దిశగా ఇప్పటికే కిషన్ రెడ్డి, రాంచందర్ రావులు ప్రచార బాట పట్టారు. మరి కొద్ది రోజుల్లో మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ నుండి ముఖ్యనేతలు ఇప్పటికే ప్రచార బరిలో దిగగా, అధికార కాంగ్రెస్ పార్టీ నుండి సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రచార తీరుతెన్నులపైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. అటు కాంగ్రెస్ నుండి సీఎం రేవంత్, ఇటు బీఆర్ఎస్ నుండి కేసీఆర్, బీజేపీ నుండి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ వంటి వారు ప్రచారంలోకి దిగితే మాత్రం ఈ పోటీ రసవత్తరంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# మెదక్ కాంగ్రెస్ లో కలహాల కాపురం

మెదక్ ,అక్టోబరు 22, జహీరాబాద్ సెగ్మెంట్ రాష్ట్రంలోనే కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గాలలో ఒకటి. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అత్యంత సన్నిహితుడిగా ఉన్న బాగారెడ్డి ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మలిచారు. ఆ తర్వాత గీతారెడ్డి ఆ పరంపరను కొనసాగిస్తూ వచ్చారు.అయితే గత కొంత కాలంగా గీతారెడ్డి వయోభారంతో నియోజకవర్గ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గత ఎన్నికల్లో ఆమె పోటీకి దూరంగా ఉండిపోవడంతో వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి చంద్రశేఖ పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు చేతిలో ఓడిపోయారు. తన ఓటమికి సెట్విన్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డితో పాటు మరో నేత ఉజ్వల్ రెడ్డే కారణమని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆరోపణలు గుప్పించడంతో గ్రూపు రాజకీయాలకు తెరలేచినట్లైంది.సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, మరో నాయకుడు ఉజ్వల్‌రెడ్డి, చంద్రశేఖర్ ముగ్గురు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారట. ఇటీవల జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డిని చంద్రశేఖర్ సస్పెండ్ చేశాడు. అయితే ఆ సస్పెన్షన్ చెల్లదంటూ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి వెంటనే ప్రకటించడం సంచలనం రేపింది.తను ముఖ్యకార్యకర్తల సమావేశం పెడితే కార్యకర్తల్ని నర్సింహారెడ్డి రాకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని, అందుకే సస్పెండ్ చేయాల్సి వచ్చిందని చంద్రశేఖర్ చెప్తున్నారు. నర్సింహారెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు గిరిధర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ పరిణామాలతో గ్రూపు రాజకీయాలు మరోసారి భగ్గుమన్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే సీటుగా ఉన్న జహీరాబాద్‌లో చంద్రశేఖర్ ఓడిపోవడానికి ఆయన వ్యవహారశైలే ప్రధాన కారణమని గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. అయినా చంద్రశేఖర్ వ్యవహార శైలిలో ఏమాత్రం మార్పు రాలేదన్నది వారి వాదన. ఇలా మూడు గ్రూపులుగా విడిపోయి పార్టీ ప్రతిష్టను మరింత దిగజార్చుతున్నారని కార్యకర్తలు వాపోతున్నారు.

# పీక్స్ కు చేరిన పొలిటికల్ హీట్

హైదరాబాద్, అక్టోబరు 22 తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనంతగా పొలిటికల్ హీట్ ను పీక్స్ కు తీసుకెళ్లాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వచ్చిన విషయం తెలిసిందే. సాధారణంగా సిట్టింగ్ సీటుకు అనివార్య కారణాల వల్ల మధ్యలో ఎన్నికలొస్తే, సానుభూతి పైనే సిట్టింగ్ ఎమ్మెల్యే కు చెందిన పార్టీ ఆశలు పెట్టుకుంటుంది. అందులోనూ మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించడంతో సానుభూతి ఓటింగ్ పై ఇంకాస్త ఎక్కువ ఆశలే పెట్టుకుంది బీఆర్ ఎస్ పార్టీ. దీనికితోడు జూబ్లీహిల్స్ బరిలో నిలిచిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీత ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న తీరు, కాస్త కొత్తగా ఉంది.కేటీఆర్ వంటి కీలక నేతలు పాల్గొన్న బీఆర్ ఎస్ ఎన్నికల సభల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సునీత భావోద్వేగం ఆపుకోలేక, భర్తను అభిమానించే కార్యకర్తలను చూసి తీవ్ర దుఖంతో కన్నీళ్లు పెట్టుకుంటున్న తీరు చూసి సొంత పార్టీ నేతలే షాకవుతున్నారు. కనీసం వేదికపై నోటి నుండి మాటలు రాలేనంతగా ఆమె విలపిస్తుంటే, మాగంటి గోపీనాథ్ అభిమానులే కాదు, చూస్తున్న ఓటర్లను సైతం కలచివేస్తోంది. భర్త, పిల్లలు తప్ప ఇన్నాళ్లు రాజకీయాలను కన్నెత్తి చూడని సునీత ,ఇప్పుడు ఏకంగా హో?రాహోరీ పోరులో ఎమ్మెల్యేగా గెలుపు కోసం అధికార పార్టీతోనే పోటీపడుతున్నారు. కన్నీళ్లే ప్రచారాస్త్రంగా మాగంటి సునీత ప్రచారం కొనసాగుతున్న తీరుపై కాంగ్రెస్ నేతలు విమర్శలతో విచరుకుపడుతుంటే, మరోవైపు బీఆర్ ఎస్ నేతలు,సోషల్ మీడియాలో సైతం సునీతకు గట్టిగానే మద్దతు లభిస్తోంది. గతంలో జూబ్లీహిల్స్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి, నమ్మిన క్యాడర్, నమ్ముకున్న నియోజకవర్గ ఓటర్లతోపాటు భార్య సునీతపై సానుభూతి ఖచ్చితంగా వర్కవుట్ అవుతుందనే కొండంత ఆశతో ఉన్నారు బీఆర్ ఎస్ నేతలు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీపడుతన్న నవీన్ కుమార్ యాదవ్ సైతం రాజకీయాల్లో తానేం తక్కువ కాదంటూ మొదటి నుండి జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. తీవ్ర పోటీలో సైతం సీటు దక్కించుకున్న నవీన్ , సీటు ప్రకటన క్షణం నుండి నామినేషన్ వేసే వరకూ పార్టీలో సీనియర్లు, కుల పెద్దలు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన బీసీ నేతలు ఇలా ప్రతీ ఒక్కరినీ స్వయంగా వెళ్లి కలసి ,వారి మద్దతు తీసుకున్నారు.తనకు సీటు కేటాయించుకుండా అడ్డుపడ్డ అంజన్ కుమార్ యాదవ్ , అనిల్ కుమార్ యాదవ్ లను సైతం తానే స్వయంగా వెళ్లి కలసి , వారి మెప్పుపొందరాంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు.ప్రతిపక్ష బీఆర్ ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కూడా నవీన్ కలిసారంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. ఇలా పార్టీలతో సంబంధం లేకుండా మనోడు అనిపించుకునేలా నవీన్ వ్యూహాత్మకంగా దూసుకుపోతున్నారు. గతంలో రెండు సార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం, ముఖ్యంగా ఎంఐఎం మద్దతు దండిగా ఉన్న నేపథ్యంలో గెలుపు పై గట్టి ధీమాతో ఉన్నారు నవీన్ కుమార్ యాదవ్. నామినేషన్ ముందు వరకూ శత్రువులను సైతం దగ్గర చేసుకునే ప్రయత్నం చేయడం, నామినేషన్ తరువాత ఓటర్లను ఆకర్షించేలా ప్రచారం ముమ్మరం చేయడం ద్వారా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి,సానుభూతి, బీఆర్ ఎస్ బలమైన క్యాడర్ ను తట్టుకుని నవిన్ విజయం సాధిస్తారా లేదా అనేది వేచిచూడాలి.జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ది లంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారం తీరు కాంగ్రెస్ , బీఆర్ ఎస్ కు దీటుగా కొనసాగుతో?ంది. గత ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ ను ఏమాత్రం అభివృద్ది చేయలేదని,బిజేపి అధికారంలోకి వస్తే ,మేం చేయబోయే అభివృద్ధి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు దీపక్ రెడ్డి. గత ఎన్నికల సమయంలో మేము మూడవ స్దానంలో ఉన్నాం. ఇప్పుడు రెండ స్దానికి? చేరుకున్నాం. నెక్ష్ ఈ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయమే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎఐఎం ,కాంగ్రెస్ కలిసినా భయంలేదు. మాకు పదిశాతం ఓట్లు పెరిగితే చాలు గెలిచితీరుతామం టున్నారు. దేశంలో మోదీ అభివృద్ది , కిషన్ రెడ్డి నాయక`త్వంతో గెలపు పక్కా అంటూ లెక్కలు చెప్పేస్తున్నారు. పోటీ బీఆర్ ఎస్ వర్సెస్ బీజేపీ మధ్యే ఉంది. గెలిచేది బీజేపినేని, ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రచారం పీక్స్ కు తీసుకెళుతున్నారు లంకల దీపక్ రెడ్డి. అధికార కాంగ్రెస్ ను లైట్ తీసుకున్న బీజేపి అభ్యర్ది గెలుపు లెక్కలు పోలింగ్ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ తెస్తాయో , లేదో వేచిచూడాలి.

# ఆదివాసి హక్కుల సాధన కోసం పోరాడిన వీరుడు కొమురంభీం

**-కొమురంభీం కు ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు**

మంథని , ఆదివాసి హక్కుల సాధన కొరకు తన జీవితాంతం పోరాడిన గొప్ప గోండు వీరుడు కొమురం భీం అని మంథని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం మంథని పట్టణంలోని రాజ గృహలో ఆదివాసుల ఆరాధ్య దైవమైన కొమురం భీం 125వ జయంతి ని ఘనంగా బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కొమురం భీం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజనుల హక్కుల కొరకు జీవితాంతం పోరాడిన వీరుడు కొమురంభీం అని కొనియాడారు.జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆడవి బిడ్డల హక్కుల కోసం, గిరిజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గోండు వీరుడు కొమురం భీం అని అన్నారు. ఆయన దేశానికి గర్వకారణమని, గిరిజనుల ఆత్మగౌరవ ఉద్యమాలకు మార్గదర్శకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాయితి సమ్మయ్య, పుప్పాల తిరుపతి, గొబ్బూరు వంశీ, మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య, పిల్లి సత్యం, ఇర్ఫాన్, విజయ్ కుమార్, జావీద్, సదన్ కుమార్, మల్లేష్ యాదవ్, మాచిడి సత్యనారాయణ గౌడ్, దాసరి ధర్మేందర్, రాదండి శంకర్, గణేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# జీవీకే లో 200 మంది విద్యార్దులకు ఎంబిబిఎస్ పట్టాల ప్రదానం

హైదరాబాద్,జీవీకే ఎడ్యూటెక్ టెక్ సంస్థ డైరెక్టర్ డా.జి.విద్యా కుమార్ బ్రదర్స్ ఆధ్వర్యంలో విదేశాలలో ఎంబిబిఎస్ విద్యను పూర్తిచేసుకున్న 200 మంది విద్యార్థులకు పట్టా ప్రదానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్, మాజీ సెంట్రల్ యూనియన్ మినిస్టర్ డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, మాజీ బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాబరణం కృష్ణ మోహన్ రావ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటి స్పీకర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మెడికల్ సీట్లు పెంచి మెడికల్ విద్యను పేద ప్రజలకు అందిస్తున్నారని కొనియాడారు. ప్రైవేట్ లో మెడికల్ విద్యను అభ్యసించాలంటే చాలా ఖర్చుతో కూడుకుందని అలాంటి వారికోసం జీవీకే సంస్థ వారు యువతకు చేయూతను అందించే విధంగా ఎంబిబిఎస్ ను విదేశాలలో తక్కువ ఫీజులతో పూర్తి చేయించడం ఎంతో అభినందనీయమన్నారు. విదేశాలలోని వైద్య కళాశాలతో ఒప్పందం కుదుర్చుకొని 20 లక్షలలో పూర్తి చేయటం గొప్ప విషయమన్నారు. తెలంగాణ యువతను విద్య, వైద్యం వైపు నడిపిస్తున్న జీవీకే బ్రదర్స్ కు అభినందనలు తెలిపారు. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించి రాష్ట్రానికి సేవలందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుయ్యబట్టారు. డాక్టర్ అయిన వారు మెరుగైన వైద్యం అందించే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ హితవు పలికారు.

# రష్యా దాడుల్లో చిన్నారులు సహా ఏడు మంది మృతి : జెలెన్‌స్కీ

కీవ్:రష్యా తాజాగా చేపట్టిన డ్రోన్, మిస్సైల్ దాడుల్లో ఏడు మంది మరణించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోల్డోమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని రెండవ పెద్ద నగరమైన ఖార్కివ్‌లో ఉన్న కిండర్‌గార్డెన్‌పై అటాక్ జరిగింది. వరుస దాడుల వల్ల కీవ్‌లో కూడా నష్టం జరిగింది. చిన్నారులతో కలిపి సుమారు 26 మంది గాయపడినట్లు జెలెన్‌స్కీ చెప్పారు. అయితే బుదాపెస్ట్‌లో పుతిన్‌తో జరగాల్సిన భేటీని డోనాల్డ్ ట్రంప్ రద్దు చేసుకున్నారు. ట్రంప్, యూరోప్ నేతలు పిలుపు ఇచ్చినా.. ఫ్రంట్‌లైన్ వద్ద కాల్పులు ఆగడం లేదని రష్యా పేర్కొన్నది.బ్రియాన్‌స్క్ బోర్డర్ ప్రాంతంలో ఉన్న రష్యా రసాయనిక ప్లాంట్‌పై ఉక్రెయిన్ మిలిటరీ అటాక్ చేసింది. బ్రిటన్ పంపిన స్టార్మ్ షాడో మిస్సైల్‌తో ఉక్రెయిన్ ఆ దాడిలో పాల్గొన్నది. రష్యా ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను చేధించి ఆ స్టార్మ్ షాడో క్షిపణులు విజయవంతంగా దూసుకెళ్లినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. బ్రియాన్‌స్క్ ప్లాంట్‌లో గన్ పౌడర్, పేలుడు పదార్థాలు, రాకెట్ తయారీ చేస్తుంటారు.



# నేడు భగినీ హస్త భోజనం

**-కార్తీక శుద్ధ విదియ నాడు సోదరి ఇంట్లో సోదరుడు భోజనం చేస్తారో వారికి నరలోక ప్రాప్తి, అపమృత్యు భయం ఉండదు**

**-సోదరీమణులకు భగినీ హస్త భోజన శుభాకాంక్షలు**

( పెండ్యాల రామ్ కుమార్ మంథని )

భగిని' అంటే...చెల్లెలైనా కావచ్చు., అక్క అయినా కావచ్చు. 'హస్తభోజనం' అంటే... చేతి భోజనము అని అర్థం. అంటే.. సోదరి చేతివంట సోదరుడు తినడం అన్నమాట. ఇందులో కొత్త విషయం ఏముందని మీరు అడగచ్చు. సాధారణంగా వివాహమైన చెల్లెలు, అక్క ఇంటిలో తల్లిదండ్రులుగానీ., అన్నదమ్ములుగానీ భోజనం చేయడానికి ఇష్టపడరు. కారణం తినకూడదని కాదు. ఆడపిల్ల ఋణం ఉంచుకోవడం పుట్టింటివారికి ఇష్టం ఉండదు. శుభసందర్భాలలో., శుభకార్యాలలో వచ్చి భుజించినా తప్పులేదు కానీ., ఊరికే వచ్చి తినడం మర్యాద కాదని మన సాంప్రదాయం. కానీ కార్తీక శుద్ధ విదియనాడు మాత్రం వివాహం అయిన సోదరి ఇంటిలో సోదరుడు భుజించితీరాలని శాస్త్రం నిర్ణయించింది. దీనికి ఓ కథ కూడాఉంది. ఆ కథ ఏమిటంటే.... సూర్యభగవానునకు సంధ్యాదేవి వలన కలిగిన సంతానంలో యముడు, యమున ఒకరు. 'యమునకు' అన్నయ్య 'యముడు' అంటే ఎంతో ఇష్టం. యమునకు కూడా అంతే. యముడు తన చెల్లెలును ప్రేమగా 'యమీ' అని పిలిచేవాడు. యమునకు వివాహం జరిగింది.అత్తవారింటికి కాపురానికి వెళ్లింది. ఒకరోజు యమునకు తన అన్నను చూడాలని కోరిక కలిగింది. తన ఇంటికి విందుకు రమ్మని యమధర్మరాజుకు వర్తమానం పంపింది. విందుకు వస్తానని యమధర్మరాజు యమునకు మాట ఇచ్చాడు.అ రోజు అన్నయ్యకు ఇష్టమైన పదార్థాలన్నీ చేసి అన్నయ్య రాకకోసం ఎదురుచూస్తూ కూర్చుంది యమున. ఎంతసేపయినా అన్నయ్య రాలేదు. ఈ రోజు పని వత్తిడి వల్ల రాలేకపోతున్నానని, 'కార్తీక శుద్ధ విదియ' నాడుతప్పకుండా విందుకు వస్తానని చెల్లెలికి వర్తమానం పంపాడు యమధర్మరాజు.యమున సంతోషించి ఆ రోజున కూడా తన అన్నయ్యకు ఇష్టమైన పదార్థాలన్నీ తయారుచేసింది. అన్నమాట ప్రకారం యమధర్మరాజు చెల్లెలు ఇంటికి విందుకు వచ్చాడు. యమున తన అన్నయ్య నుదుట పవిత్ర తిలకం దిద్ది, పూలమాల వేసి తను చేసిన పదార్థాలన్నీ అన్నకు కొసరి కొసరి వడ్డించి ప్రేమగా తినిపించింది. చెల్లెలు అనురాగానికి ముగ్ధుడైన యమధర్మరాజు ఏ వరం కావాలో కోరుకో' అని అడిగాడు. 'ప్రతి యేడు ఇదే కార్తీక శుద్ధ విదియ నాడు తన ఇంటికి విందుకురావాలనీ, అలాగే ప్రతి సోదరుడు ఈ రోజున తన సోదరి చేతి భోజనం భుజించాలనీ' వరం కోరుకుంది యమున. యమధర్మరాజు ఆ వరాన్ని యమునకు అనుగ్రహించాడు. అలాగే ఎవరైతే ఈనాడు సోదరి ఇంట్లో భోజనం చేస్తారో వారికి నరలోక ప్రాప్తి కాని , పిలుస్తారు.– పంజాబ్ ప్రాతంలో ఈ పండుగను 'టిక్కా' అని పిలుస్తారు.మరుసటిరోజున అన్న చెల్లెలిని భోజనానికి పిలవాలి. దీనిని 'సోదరి తృతీయ' అంటారు.

# అమీన్ పూర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం లో కార్తీక పూజలు

సంగారెడ్డి,కార్తీక మాసం వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం లో కూడా ఇవాళ మొదటి రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివచ్చి, భగవంతునికి అభిషేకాలు, ఆరతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మధుపతి మాట్లాడుతూ, ఈ దేవాలయం ఆరో శతాబ్దానికి చెందినది. బృగు మహర్షి ఇక్కడ తపస్సు చేశారని పూరాణాల్లో ప్రస్తావన ఉంది, ఇక్కడి నుండి శ్రీశైలం వరకు సొరంగ మార్గం ఉందని చెబుతారు అన్నారు. కార్తీక మాసం నెలరోజుల పాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. భక్తులు విరివిగా పాల్గొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీర్వాదం పొందాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# అలజడి రేపుతున్న కొలికపూడి

విజయవాడ అక్టోబరు 22, టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి అలజడి రేపారు. తిరువూరులో ఆయన మాట్లాడుతూ ఎంపీ కేశినేని చిన్నిపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇద్దరి మధ్య ఉన్న విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. మరోవైపు కొలికపూడిపై టీడీపీ నేతలు ధ్వజమెత్తున్నారు. ప్రశాంతంగా ఉన్న తిరువూరులో కావాలనే కలకలం రేపుతున్నారని మండిపడుతున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిని టార్గెట్ చేస్తూ కొలికపూడి తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ పదవులు అమ్ముకుంటూ అవినీతి పాల్పడుతున్నారని మండిపడ్డారు. గతంలో పార్టీ పదవులు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో లీడర్ల చుట్టూ తిరిగే వాళ్లని ఇప్పుడు ఎంపీ కార్యాలయంలోనే కూర్చొని పదవులు డబ్బులు ఇచ్చే వాళ్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రేషన్ మాఫియా, ఇసుకు మాఫియా నడుపుతూ పార్టీ పదవులు అమ్ముకుంటున్నారని అన్నారు. ఎంపీ కార్యాలయంలోని మూల్పూరి కిశోర్ చేస్తున్న దందాతో పార్టీ నేతలకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ కార్యాలయం కేంద్రంగా సాగుతున్న దందాను అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు కొలికపూడి. ఈ నెల 24న రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. తిరువూరులో జరుగుతున్న పరిణామాలు వివరిద్దామని కార్యకర్తలకు సూచించారు. అయితే ఎంపీపై కొలికపూడి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. దీంతో కొలికపూడిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో రాజకీయ అలజడి రేపుతున్నారని ఆగ్రహంతో ఉన్నారు. కొలికపూడి మద్యం దుకాణాల నుంచి నెల నెల వసూళ్లు చేస్తున్నారని, మట్టి మాఫియాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగుల బదిలీల కోసం కూడా కొలికపూడి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా కొలికపూడి ఏదో రకంగా వార్తల్లో ఉంటూ వస్తున్నారు. పార్టీలో తిరుగుబాటు చేస్తూ, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ ఇప్పటికే అధిష్టానం వద్ద పలుమార్లు క్లాస్‌లు కూడా తీసుకున్నారు. ఇప్పుడు మరో కొత్త వివాదంతో మరోసారి సంచలనంగా మారుతున్నారు. పలు మార్లు చంద్రబాబు, ఇతర నేతలు పిలిచి ఆయనకు హితబోధ చేశారు. కానీ ఆయనలో మార్పు కనిపించలేదు.

# ఇంటర్ లో తగ్గిన పాస్ మార్కులు

విజయవాడ అక్టోబరు 22, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసాకి కాస్త ముందుగానే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చ ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు గడువు అక్టోబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత రూ.1,000 ఆలస్య రుసుముతో అక్టోబర్ 30 వరకు ఫీజు చెల్లింపుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల తెలపింది. థియరీ పేపర్లకు రూ.600, ప్రాక్టికల్స్‌కు రూ.275, బ్రిడ్జికోర్సు సబ్జెక్టుకు రూ.165 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అయితే 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థుల పాస్ పర్సంటేజీ, పాస్ మార్కుల విధానంలోనూ కీలక మార్పులు రానున్నాయి. ఈ మేరకు తాజాగా ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇంటర్ జాగ్రఫీ పేపర్ మార్కుల విధానంలో గతంలో మాదిరి 35 శాతం మార్కులు రావల్సిన అవసరం లేదు. ఇకపై కనీసం 30 మార్కులు వచ్చినా ఉత్తీర్ణత పొందినట్లుగానే పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఫస్ట్ ఇయర్ రెగ్యులర్ విద్యార్థులకు జాగ్రఫీ ప్రశ్నపత్రం 75 మార్కులకు ఉంటుంది. దీన్ని 85 మార్కులకు చేశారు. కొత్త మార్పులతో జాగ్రఫీని ఎలెక్టివ్ (ఛాయిస్) సబ్జెక్టుగా పరిగణిస్తారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రంతో సమానంగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. అంటే జాగ్రఫీ ప్రాక్టికల్ పరీక్షలను 50 మార్కులకు బదులు 30 మార్కులకు నిర్వహిస్తారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలో కనీసం 35 శాతం అంటే 11 మార్కులు రావాల్సి ఉంటుంది. దీన్ని 30%కి తగ్గించడంతో 9 మార్కులు వస్తే ఉత్తీర్ణత పొందినట్లుగా పరిగణిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో రెగ్యులర్ అభ్యర్థులుగా ప్రవేశం పొందిన ఇంటర్ విద్యార్థులకు మాత్రమే ఇది వర్తిస్తుం

# ఎంపీగానే రాఘవరెడ్డి పోటీ...

ఒంగోలు, అక్టోబరు 22, ఊహించిందే జరిగింది. ఒంగోలు ప్రజలకు అంతో క్లారిటీ ఉంది. ఆయన కూడా అదును చూసి ప్రకటన చేశారు. బర్త్ డే సందర్భంగా..సంచలన స్టేట్‌మెంట్ ఇచ్చారు ఒంగోలు టీడీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని అంటూనే..తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చేస్తారని తెలిపారు. చంద్రబాబు ఆదేశాల ప్రకారమే గత ఎన్నికల్లో తాను పోటీ చేశానని చెప్పుకొచ్చారు.మాగుంట కుటుంబ రాజకీయ వారసుడిగా రాఘవరెడ్డిని రంగంలోకి దింపాలని శ్రీనివాసులు రెడ్డి ఎప్పటి నుంచో ఆరాటపడుతున్నారు. వయస్సు మీద పడుతుండటంతో తన కుటుంబ వారసుడిని రంగంలోకి దింపేందుకు ఇదే కరెక్ట్ సమయమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లోనే టీడీపీ నుండి తన కుమారుడిని ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపేందుకు శతవిధాలా ప్రయత్నించారు ఎంపీ మాగుంట. మొన్నటి సారి ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి, గిద్దలూరు లేదా దర్శి అసెంబ్లీ నుంచి మాగుంట కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. కానీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు రాఘవరెడ్డి ఆసక్తి చూపలేదట.టీడీపీ అధిష్టానం రాఘవరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా పరిగణలోకి తీసుకున్నా.. సర్వేల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డికే ప్రజలు ఓటేశారని ఆయన వైపే మొగ్గు చూపారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రాఘవరెడ్డిపై ఆరోపణలు..అరెస్టులు వంటి కీలక పరిణామాలతో తప్పని పరిస్థితుల్లో మాగుంటనే బరిలో దింపింది టీడీపీ అధిష్టానం. ఓవైపు వయోభారం..మరోవైపు తన కుమారుడి పొలిటికల్ ఎంట్రీ కోసం ఆశపడుతున్న మాగుంట శ్రీనివాసులురెడ్డి..తన తనయుడు రాజకీయ అరంగేట్రానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట. తాను రాజకీయాల్లో యాక్టీవ్‌గా ఉన్నప్పుడే తన కుమారుడిని వారసుడిగా లైన్‌లోకి దింపి తమ కుటుంబ చరిష్మాను నిలబెట్టుకోవాలని పట్టుదలతో ఉన్నారట మాగుంట. దీంతో జన్మదిన వేడుకల సందర్భంగా తన మనసులో మాటను మరోసారి బయటపెట్టారు ఎంపీ మాగుంట.రాఘవరెడ్డి ఇప్పటికే పొలిటికల్‌గా యాక్టీవ్‌గా ఉంటున్నారు. తన తండ్రి శ్రీనివాసులురెడ్డి రాజకీయ వ్యవహారాలతో పాటు వ్యాపారాల్లో చేదోడువాదోడుగా ఉంటూ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల టైమ్‌లో కూడా రాఘవరెడ్డి ప్రచారం చేశారు. మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒంగోలు పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఏడు నియోజకవర్గాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల తర్వాత కూడా యాక్టీవ్‌గా ఉంటూ వస్తున్నారు రాఘవరెడ్డి. నియోజకవర్గాల వారీగా నేతలను కలుస్తూ..సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపుతున్నారు.

# నారాయణ... నారాయణ

నెల్లూరు, అక్టోబరు 22,ఏపీ రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గం ఎప్పుడూ హాట్ టాపిక్ గానే ఉంటుంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మను ఉద్దేశించి మంత్రి నారాయణ చేసినట్లుగా భావిస్తున్న 'జీరో' వ్యాఖ్యలు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పవన్ కల్యాణ్ గెలుపు కోసం తన సీటును త్యాగం చేసిన వర్మకు, జనసైనికులు, కొందరు కూటమి నాయకుల నుంచి ఇప్పటికే అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా మంత్రి నారాయణ వ్యాఖ్యలతో పిఠాపురం టీడీపీలో అసంతృప్తి తీవ్రస్థాయికి చేరింది.పిఠాపురం టీడీపీలో వర్మ బలమైన నేతగా గుర్తింపు పొందారు. గతంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన రికార్డు ఆయనకుంది. 2024 ఎన్నికల్లో కూటమి ఒప్పందంలో భాగంగా ఈ సీటు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటాయించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాలు, ముఖ్యంగా ఎమ్మెల్సీ పదవి హామీతో వర్మ తన సీటును త్యాగం చేశారు. పవన్ కల్యాణ్ విజయం కోసం ఆయన, ఆయన అనుచరులు క్రియాశీలకంగా పనిచేశారు. అయితే, ఎన్నికల ఫలితాల తర్వాత పిఠాపురంలో టీడీపీ-జనసేన శ్రేణుల మధ్య సమన్వయం లోపించింది. ముఖ్యంగా వర్మకు, ఆయన అనుచరులకు జనసైనికుల నుంచి సరైన గౌరవం దక్కలేదనే ఆరోపణలు వచ్చాయి. జనసేన నేత, పవన్ సోదరుడు నాగబాబు వంటి నాయకులు సైతం పరోక్షంగా వర్మను ఉద్దేశించి సెటైర్లు వేయడం ఈ వివాదానికి ఆజ్యం పోసింది. అధిష్ఠానం ఆదేశాలకు కట్టుబడి వర్మ మౌనం వహించినప్పటికీ, ఆయన వర్గీయుల్లో అసహనం పెరిగింది., మంత్రి నారాయణ కొందరితో మాట్లాడినట్లుగా చెబుతున్న ఒక ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఆడియోలో, పిఠాపురంలో కూటమిలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి ప్రస్తావిస్తూ? "వర్మ చాలా దూకుడు ఉన్న వ్యక్తి. పవన్ కల్యాణ్ గెలిచిన తర్వాత, మన పార్టీ నేత (వర్మ)తో వాళ్లకు (జనసైనికులకు) ఘర్షణ జరుగుతోంది. గత మూడు నాలుగు నెలల నుంచి అతన్ని (వర్మను) జీరో చేశాం" అన్నట్టుగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వర్మకు తీవ్ర ఆగ్రహం తెప్పించాయి. తాను చంద్రబాబు, లోకేశ్‌ల ఆదేశాల మేరకే మౌనంగా ఉన్నానని, పార్టీ బలోపేతం కోసమే ఎటువంటి విమర్శలకూ సమాధానం చెప్పడం లేదని వర్మ స్పష్టం చేశారు. "ఎవడో కర్మ అంటే నాకేంటి, ఎవడో గడ్డిపరక అంటే నాకేంటి. వర్మ అంటే ఏమిటో పిఠాపురం ప్రజానీకానికి తెలుసు" అంటూ మంత్రి నారాయణపై పరోక్షంగా సెటైర్లు వేశారు. తాను టీడీపీలో పిల్లర్ లాంటి వాడినని కూడా స్పష్టం చేశారు.వివాదం పెద్దదై, కూటమిలో ప్రకంపనలు సృష్టించడంతో మంత్రి నారాయణ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తన మాటలను వక్రీకరించారని, తాను పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య ఉన్న విభేదాలను 'జీరో' చేశామని మాత్రమే చెప్పానని వివరణ ఇచ్చుకున్నారు. సోషల్ మీడియాలో కట్ అండ్ పేస్ట్ చేసి ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ అంశంపై విశాఖ పర్యటనలో ఉన్న మంత్రి నారాయణను వర్మ కలిసి చర్చించారు. ఈ భేటీ తర్వాత వర్మ మాట్లాడుతూ..



మంత్రి నారాయణపై వస్తున్న వార్తలు అసత్య ప్రచారాలని కొట్టిపారేశారు. పేటీఎం బ్యాచ్ చేసే అసత్య ప్రచారాలను నేను పట్టించుకోనని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన సమన్వయంతోనే పనిచేస్తున్నాయని, మంత్రి నారాయణ కాకినాడ జిల్లాలో వారధిగా పనిచేస్తున్నారని వర్మ ప్రకటించడం గమనార్హం.మొత్తంగా, మంత్రి నారాయణ వ్యాఖ్యలు కూటమిలోని వర్గపోరును ముఖ్యంగా టీడీపీ పరిస్థితిని మరోసారి బట్టబయలు చేశాయి. వర్మ త్యాగాన్ని కొందరు నాయకులు తేలికగా తీసుకుంటున్నారనే భావన టీడీపీ శ్రేణుల్లో బలపడింది. హైకమాండ్ జోక్యంతో ఈ వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినప్పటికీ, వర్మ విషయంలో అధిష్ఠానం హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి, ఆయనకు దక్కాల్సిన గౌరవం లభించకపోతే పిఠాపురం టీడీపీలో అసంతృప్తి రాజుకునే ప్రమాదం లేకపోలేదు. ఈ పరిణామాలు కూటమి సమన్వయానికి సవాల్‌గా నిలుస్తున్నాయి.

# 300 ఇళ్లు...350 సర్కార్ కొలువులు

కడప అక్టోబరు 22, కడపలోని పెద్ద తండా గ్రామం జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. 300 ఇళ్లున్న ఈ మారుమూల తండాలో.. ఒక్కరు ఇద్దరూ కాదు.. ఏకంగా 350 మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. కనీస సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చిన ఈ తండా వాసులు విద్య విలువను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగారు. పేదరికాన్ని జయించి, బాగా చదువుకుని ప్రభుత్వ కొలువులు సాధించారు. ఇళ్ల కన్నా.. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగస్తులు ఉండటం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరుస్తోంది. కొన్నాళ్ల క్రితం వరకు కూడా ఊరికో ప్రభుత్వ ఉద్యోగి ఉంటే చాలా గొప్పగా భావించేవారు. అయితే ఇప్పుడు చాలా మంది యువత ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా కష్టపడుతున్నారు. కనుక ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే గ్రామం మాత్రం వీటన్నింటికి భిన్నం. ఇక్కడ మొత్తం ఇళ్ల సంఖ్య 300 అయితే ఉద్యోగాలు చేసే వారి సంఖ్య.. 350. వీరిలో ప్రభుత్వ ఉద్యోగులే అధికం. అవును మీరు విన్నది నిజమే. ఇక్కడి చాలా ఇళ్లలో తప్పనిసరిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు. కొన్ని ఇండ్లలో ఇద్దరు, ముగ్గురు కూడా ఉన్నారు. మరి ఇంత మంది ప్రభుత్వ కొలువులు సాధించారంటే ఇదేదో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం, పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతం అనుకుంటే పొరపాటే.ఇదొక మారుమూల తండా. కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉంది ఈ తండా. ఇక్కడ నుంచి కాలేజీకి వెళ్లాలంటే.. 50 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇంటికి దగ్గర్లోనే బడి ఉన్నా.. చదువుకోమంటే బద్దకించే వారు ఎందరో ఉన్నారు. కానీ ఈ తండా వాసులు మాత్రం అలా కాదు. వారికి చదువు విలువ తెలుసు. అందుకే గ్రామంలోని చాలా మంది బాగా చదువుకుని ప్రభుత్వ కొలువు సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. మరి ఇంతకు ఈ తండా ఎక్కడ ఉంది అంటే.... కంభంవారిపల్లి మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ పరిధిలో ఉంది పెద్ద తండా. ఇది చుట్టు పక్కల గ్రామాలకు ఆదర్శరంగా నిలుస్తుంది. సుమారు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ కనీస సౌకర్యాలు లేవు. వైద్యం, విద్య తండా వాసులకు అందని ద్రాక్ష. అలాంటి గ్రామం నేడు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోంది. ఊళ్లో ఇక్కడ సుమారు 300 గడపలు ఉంటే.. చేసుకుని.. బాగా చదివారు. ఎక్కువ మంది పట్టణ ప్రాంతాల్లోని వసతి గృహాల్లో ఉంటూనే చదివి, ఉన్నత స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం గ్రామంలో టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, పోలీసులు, బ్యాంకు మేనేజర్లు, ఆర్టీసీ ఉద్యోగులు, టీటీడీ ఉద్యోగులు, వైద్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉన్నారు. వీరంతా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారే కావడం విశేషం. పేదరికానికి భయపడకుండా బాగా చదవి.. మంచి ఉద్యోగం సాధించి.. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

# చెత్తతో కరెంట్ తయారీ

తిరుపతి, అక్టోబరు 22,తిరుపతిలో చెత్తతో కరెంటు తయారు చేసే ప్లాంట్ మళ్ళీ మొదలైంది! 2016లో ఆగిపోయిన ఈ ప్రాజెక్టును ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ముందుకు తెచ్చింది. 33 ఎకరాల్లో 12 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో కసరత్తు చేస్తున్నారు. చెత్తను వేరు చేసి, మండించి, విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీనితో తిరుపతి చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నాలు మొదలయ్యాయి. 2016లో రూ.100 కోట్లతో 12 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్లాంట్ పెట్టాలని అనుకున్నారు. అప్పట్లో జిందాల్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒప్పందం కూడా జరిగింది. కానీ స్థలం దొరక్క ఆగిపోయింది.. దీంతో ఆ ప్రాజెక్ట్ అక్కడితో ఆగిపోయింది. ఇప్పుడు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఈ ప్రాజెక్టును మళ్లీ ముందుకు తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి క్లస్టర్ పరిధిలో 33 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని జులైలో ఆదేశాలు ఇచ్చింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ కూడా ఈ విషయంలో ఆలస్యం చేయొద్దని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్లాంట్ వస్తే తిరుపతిలో చెత్త సమస్యకు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు.తిరుపతి సమీపంలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. ఈ ప్లాంట్‌లో, ముందుగా చెత్త బరువును తూకం వేస్తారు. ఆ తర్వాత, అందులోని లోహాలు, కరగని ప్లాస్టిక్, టైర్లు, గాజు వస్తువులు, భవనాల వ్యర్థాలు వంటి వాటిని వేరు చేస్తారు. మండేందుకు అనువైన చెత్తను ఒక నిల్వ కేంద్రంలో (స్టోరేజ్ పిట్) నింపుతారు. ఈ నిల్వ కేంద్రంలో ఏడు వేర్వేరు భాగాలు ఉంటాయి. ప్రతి రోజు ఒక భాగంలో చెత్తను నిల్వ చేయడం ద్వారా, దానిలోని తడి శాతాన్ని తగ్గిస్తారు . ఎనిమిదో రోజున, ఆటోమెటిక్ క్రేన్ల సహాయంతో స్టోరేజ్ పిట్ నుంచి చెత్తను బాయిలర్‌లోకి పంపుతారు. బాయిలర్‌లో చెత్తను మండించడం వల్ల అందులోని నీరు ఆవిరిగా మారుతుంది. ఈ ఆవిరి శక్తిని ఉపయోగించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్తును బాయిలర్ పక్కనే ఉన్న స్విచ్ యార్డుకు పంపిస్తారు. అక్కడి నుంచి, ఈ విద్యుత్తును ఏపీఎస్పీడీసీఎల్ గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారు.ఈ విధంగా, వ్యర్థాలను ఉపయోగకరమైన విద్యుత్తుగా మార్చే ప్రక్రియ జరుగుతుంది. ఈ పద్ధతి పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. చెత్తను వేరు చేయడం, నిల్వ చేయడం, ఆపై మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. చెత్తను బాయిలర్‌లో కాల్చినప్పుడు, వెలువడే వాయువులను ఫ్లూగ్యాస్ క్లీనింగ్ పద్ధతిలో శుద్ధి చేస్తారు. ఈ ప్రక్రియలో స్లాక్డ్ లైమ్, యాక్టివేటెడ్ కార్బన్ వంటివి వాడతారు. శుద్ధి చేసిన వాయువులను 65 మీటర్ల ఎత్తులో ఉన్న పొగగొట్టం ద్వారా బయటకు వదులుతారు. చెత్తను కాల్చగా 14 శాతం ఫ్లైయాష్ మిగులుతుంది. ఈ ఫ్లైయాష్‌తో రోజుకు 7500 ఇటుకలు తయారు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణతో పాటు, ఇటుకల తయారీకి అవసరమైన ముడిసరుకు కూడా లభిస్తుంది.కర్నూలు సభలో ఆసక్తికర సన్నివేశాలుతిరుపతి, చంద్రగిరి పరిసరాల్లో 12 మెగావాట్లతో ఈ పవర్ ప్లాంట్ ప్లాన్ చేస్తున్నారు. రోజుకు 600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు అవసరం అవుతాయి. తిరుపతి నగరంలో పోగయ్యే చెత్త 227 మెట్రిక్ టన్నులు ఉంటుంది. ప్లాంటుకు రోజుకు 90 మెట్రిక్ టన్నుల చెత్త తరలిస్తారు.. మిగతాది తిరుపతి పరిసరాల నుంచి సేకరిస్తారు.ప్లాంటుకు రోజుకు 500 కేఎల్‌డీ నీళ్లు అవసరం అవుతాయి అంటున్నారు. మొత్తం మీద పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి.

# మూడేళ్ల ముందు నుంచే ప్రచారం

విజయవాడ, అక్టోబరు 22, ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల టైమ్ ఉంది. కానీ రేపో మాపో ఎలక్షన్ అన్నట్లుగా..సీఎం చంద్రబాబు అప్పుడే ప్రచారం స్టార్ట్ చేశారు. ఎక్కడికి వెళ్లినా మీ ఓటు మాకేనని అభ్యర్థిస్తున్నారు. ప్రతీ అంశంలో ప్లస్‌లు, మైనస్‌లు బేరీజు వేసుకుని మరీ ముందుకెళ్తున్నారు. కూటమిలో గ్యాప్ రాకుండా..ప్రజల్లో ప్రభుత్వంపై బ్యాండ్ నేమ్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే..ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని డిసైడ్ అయ్యారు.రేపే నోటిఫికేషన్. పది రోజుల్లో ఎలక్షన్స్. ఈ ఎన్నికలు చాలా కీలకం అన్నట్లుగా ఉంది ఏపీ రాజకీయం. ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా అధికార, విపక్షాలు ప్రతీదాన్ని అడ్వాంటేజ్‌గా మల్చుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పొలిటికల్ స్టెప్పులు ఆసక్తికరంగా మారాయి. కూటమిగా అధికారంలోకి వచ్చి 15 నెలలు అయిందో లేదో..అప్పుడే రాబోయే ఎన్నికల కసరత్తును స్పీడప్ చేశారు.ఏపీలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు 2029 మేలో జరుగుతాయి. అప్పటివరకు పాలన చూసుకుంటూ నెట్టుకురావొచ్చు. కానీ నాలుగోసారి సీఎంగా బాబు ప్రమాణం చేసిన మరుసటి రోజు నుంచే..రేపటి కోసం ఫ్యూచర్ ప్లాన్ నడుస్తూనే ఉంది. రేపే ఎన్నికలు ఉన్నాయా అన్నట్లుగా..కార్యక్రమాలు..కూటమి ప్రభుత్వ పాలన..సంక్షేమ పథకాలు..ఇలా అన్నీ బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా కూటమికి వెన్నుదన్నుగా ఉండాలని ప్రజలను కోరుతున్నారు. మళ్లీ వైసీపీ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఉదాహరణలతో మరీ చెబుతున్నారు. ఏ పథకం అయినా కార్యక్రమం అయినా జనం మధ్యనే చేస్తున్నారు.ఇక ఇప్పటికే సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్ అంటూ డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసింది కూటమి. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి సీఎం చంద్రబాబే గ్రౌండ్‌లోకి దిగేందుకు రెడీ అవుతున్నారు. నవంబర్ నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తాను అని బాబు ప్రకటించేశారు. ప్రజల దగ్గరికే వెళ్లి పథకాల అమలుపై ఆరా తీయాలని..అలా అయితే ఏవైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అప్పటి దాకా ప్రజల మధ్యనే ఉండేలా ప్రణాళిక రచిస్తున్నారట.పబ్లిక్ పల్స్‌ను పట్టుకోవడంలో చంద్రబాబు మార్క్ వేరే. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ. పైగా గ్రౌండ్ లెవల్‌లో ఏం జరుగుతుందో..జనం ఒపీనియన్ ఏంటో ఎప్పటికప్పుడు రిపోర్టులు తెప్పించుకుని స్టడీ చేయడం బాబుకు ముందు నుంచి అలవాటుగా ఉందట. ఎప్పటికప్పుడు సర్వేలు కూడా చేయించుకుంటూనే ఉన్నారు. వీటన్నింటికీ మించి ఫస్ట్ రిపోర్టులాగా..క్షేత్రస్థాయిలో పర్యటిస్తే..జనాల ఒపీనియన్ తెలుసుకోవచ్చని అనుకుంటున్నారట. ఇక 2029 ఎన్నికల్లో కూడా మొన్నటి లాగే..అద్భుతమైన విజయం సాధించాలంటే ఏమి చేయాలనేదానిపై గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు. విపక్షం ఇంకా ఫీల్డ్‌లోకి దిగకముందే ఓ అడుగు ముందుకేసి పబ్లిక్‌కు దగ్గర కావొచ్చని ప్లాన్ వేస్తున్నారట చంద్రబాబు.అటు వైసీపీ కూడా ఇన్ హౌజ్ మీటింగ్‌లో బిజీగా ఉంది. ఘోర పరాజయం..నేతల జంపింగ్‌లు..లీడర్ల అరెస్టులు..ఆ తర్వాత లిక్కర్ స్కామ్ కేసు..ఇలా వరుస ఇష్యూలతో స్ట్రగుల్స్ ఫేస్ చేసిన వైసీపీకి..ఈ మధ్యే ప్రభుత్వాన్ని కార్నర్ చేసేందుకు రెండు పెద్ద ఇష్యూస్ తగిలాయి. నకిలీ మద్యం వ్యవహారం.. మెడికిల్ కాలేజీల పీపీపీ విధానంపై..స్ట్రాంగ్ వాయిస్ వినిపించి..ప్రొటెస్ట్‌లు, విమర్శలు..అలిగేషన్స్‌తో..కూటమి సర్కార్‌పై కాస్త గట్టిగానే వాయిస్ రేజ్ చేసి జనం దృష్టిని ఆకట్టుకోలిగింది.ఇలా ఎప్పటికప్పుడు ఇష్యూ బేస్డ్‌గా జనంలోకి వెళ్తూ..ఎన్నికల వ్యూహ రచనలో కూడా జగన్ బిజీగా ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. మిర్చి, మామిడి రైతుల పక్షాన జగన్ పర్యటనలు చేసి చర్చకు తెరలేపారు. లేటెస్ట్‌గా మెడికల్ కాలేజీ అంశాన్ని వైసీపీ చాలా బలంగా జనాల్లోకి తీసుకెళ్లింది. వైసీపీ నేతల మెడికల్ కాలేజీల టూర్లతో పాటు..మాజీ సీఎం జగన్ నర్సీపట్నంలో పర్యటించిన మెడికల్ కాలేజీ పీపీపీ విధానంపై కూటమి సర్కార్ తీరును తప్పుబట్టారు.ఇక జిల్లాల పర్యటన చేస్తానని గతంలోనే ప్రకటించిన ఫ్యాన్ పార్టీ అధినేత..ముందుగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ లీడర్, క్యాడర్‌కు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరోసారి రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు కూడా జగన్ ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. అది ఎప్పుడు ఉంటుందో ఇప్పటికి క్లారిటీ లేదు. అయితే జిల్లాల టూర్ లేక పాదయాత్రకు సంబంధించి త్వరలో షెడ్యూల్ ఇచ్చి వైసీపీ కూడా ప్రజాక్షేత్రంలోకి దిగబోతోందట.అయితే ఫ్యాన్ పార్టీ ఇప్పటి నుంచే పబ్లిక్‌లోకి వెళ్లడమనేది అపోజిషన్ పార్టీగా వాళ్లకు తప్పదు. కానీ అధికారంలో ఉన్న కూటమి ఇప్పుడే అలర్ట్ అవడం.. క్షేత్రస్థాయి పర్యటనకు సీఎం చంద్రబాబు రెడీ అవుతుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. మొత్తానికి ప్రభుత్వం మారి రెండేళ్లు కాకముందే ఏపీలో రాజకీయం రంజుగా మారేలా కనిపిస్తోంది.

# ఈ హోంమేడ్ ఫేస్ మాస్క్ తో స్కిన్ కొల్లాజెన్ లెవల్స్ ను పెంచుకోవచ్చు!



మచ్చలేని, నిష్కళంక చర్మాన్ని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అందరికీ అది సాధ్యపడదు. మరియు, ప్రతిరోజూ మనం ఎదుర్కొనే మురికి, ధూళి మరియు కాలుష్యం కారణంగా, చర్మ సంరక్షణ అనేది అత్యంత క్లిష్టతరంగా ఉంటుంది. మనం తరచుగా ప్రభావిత ప్రాంతాలను శుభ్రం చేయడం, బ్లీచ్ చేయడం, మరియు ఫేషియల్ చేయించుకోవటం వంటి సౌందర్య చికిత్సలను అనుసరించడం ద్వారా, కొన్ని చర్మ సమస్యలకు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కానీ వీటి కోసం తరచుగా, వివిధరకాల స్పా మరియు సెలూన్లను సందర్శిస్తుంటాం. ఇవి ఖర్చుతో కూడిన వ్యవహారంగా ఉన్నా, నమ్మదగిన ఫలితాలను మాత్రం ఖచ్చితత్వంతో ఇవ్వలేవు. వాస్తవంగా ఈ సెలూన్ ఆధారిత చికిత్సలు, మీ చర్మానికి హానికలిగించే రసాయనాలతో కూడిన పదార్థాలను కలిగి ఉంటాయి. మరి అలాంటప్పుడు మనం సులభమైన మరియు సరళతరమైన హోంమేడ్ రెమిడీస్ అనుసరించడం ఉత్తమంగా సూచించబడుతుంది. అంతేకాకుండా, దుష్ప్రభావాలులేని చికిత్సను అందించగలిగి, ఆరోగ్యకర చర్మాన్ని నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది.సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించి తయారుచేయగలిగిన, కొన్ని అద్భుతమైన నేచురల్ హోంమేడ్ ఫేస్ ప్యాక్స్ క్రింద పొందు పరచబడ్డాయి. మరిన్ని వివరాలకు వ్యాసంలో ముందుకు సాగండి. 1. అవొకాడో, టమోటో, మరియు ఎగ్ వైట్ :అవకాడో నేచురల్ మాయిశ్చరైజర్ గా పనిచేస్తూ, హైడ్రేటెడ్ గుణాలను కలిగి ఉంటుంది. దీనిలో బీటాకెరోటిన్, లినోలెయిక్ ఆమ్లం, మరియు లెసితిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉన్న కారణంగా, చర్మాన్నినిర్జలీకరణం కాకుండా చూస్తూ, మంచి పోషణను అందివ్వగలుగుతుంది. మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి, తేమను నిర్వహించడంతోపాటుగా, మంచి పోషణను అందించడానికి టమోటో మరియు ఎగ్ వైట్లను అవకాడోతో కలిపి ఫేస్ మాస్క్ తయారుచేయవచ్చు.కావలసిన పదార్థాలు :? 2 టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు? 1 ఎగ్ వైట్అనుసరించు విధానం :? ఒక గిన్నెలో అన్ని పదార్థాలను వేసి, వాటిని మిశ్రమంగా కలపండి.? చల్లటి నీటితో కడిగి, మీ ముఖాన్ని తువాలుతో పొడిగా చేసుకోండి.? ఆశించిన ఫలితాల కోసం వారానికి ఒకసారి ఈ పద్ధతిని పునరావృతం చేయండి. 2. దాల్చిన చెక్క, తేనె, మరియు పసుపు :దాల్చిన చెక్కలోని యాంటీ మైక్రోబియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు మరియు ఆక్నే సమస్యను తగ్గించడంలో సహాయపడుతాయి. మరోవైపు, తేనె మరియు పసుపు హానికరమైన ఫ్రీరాడికల్స్ నుండి మన చర్మాన్ని రక్షిస్తుంది. తద్వారా కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది.కావలసిన పదార్థాలు :? 1 టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడి? 1 టేబుల్ స్పూన్ తేనె? ఒక చిటికెడు పసుపుఅనుసరించు విధానం : ? ఒక గిన్నెలో దాల్చిన చెక్క పొడి, తేనెను తీసుకుని మిశ్రమంగా కలపండి.? దీనికి కొంత పసుపు చేర్చి, అన్ని పదార్థాలను మరలా కలపండి.? దీన్ని మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేసి సుమారు 15 నుండి 20 నిముషాలపాటు అలానే వదిలేయండి.? ఆపై చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోండి.? కోరుకున్న ఫలితాల కోసం వారానికి రెండుసార్లు ఇలా పునరావృతం చేయండి. 3. పెరుగు మరియు అరటి :పెరుగు మీ చర్మానికి ప్రయోజనకరంగా ఉండే అనేక విటమిన్స్ మరియు పోషకాలను కలిగి ఉంటుంది. ఇది లాక్టిక్ ఆమ్లాన్ని ప్రధానంగా కలిగి ఉంటుంది. ఇది చర్మ సంరక్షణ ఉత్పత్తులలో వినియోగించే ప్రధాన పదార్థాల్లో ఒకటిగా ఉంటుంది. పెరుగు, ఫేస్ మాస్క్ రూపంలో అప్లై చేసినప్పుడు, మీ చర్మాన్ని ఎక్స్ఫోలియేట్ చేసి, ప్రకాశవంతంగా మరియు కాంతివంతంగా మార్చగలుగుతుంది. అదేవిధంగా తరచుగా ఉపయోగించినప్పుడు మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో ఉత్తమంగా సహాయపడుతుంది.కావలసిన పదార్థాలు :? 1 టేబుల్ స్పూన్ యోగర్ట్ ( లేదా పెరుగు)? 2 టేబుల్ స్పూన్ అరటి గుజ్జుఅనుసరించు విధానం :? రెండు పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకుని, వాటిని బాగా బ్లెండ్ చేయాలి.? ఈ పేస్ట్ ను మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేయండి.? 20 నిమిషాలపాటు అలానే వదిలేసి, ఆ తర్వాత చల్లని నీటితో కడిగేయండి.? ఆశించిన ఫలితాల కోసం ఈ ఫేస్ మాస్క్ ను వారంలో రెండుసార్లు పునరావృతం చేయండి. 4. ఆముదం నూనె, ఆలివ్ ఆయిల్, ఒ నిమ్మ రసం :4. ఆముదం నూనె, ఆలివ్ ఆయిల్, ఒ నిమ్మ రసం :ఆలివ్ ఆయిల్, ఆముదం నూనె, మరియు నిమ్మ, అద్భుతమైన స్కిన్ మాయిశ్చరైజింగ్ గుణాలను కలిగి ఉండడమే కాకుండా, మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను కూడా చంపగలుగుతాయి.కావలసిన పదార్థాలు :? 1 టీస్పూన్ ఆముదం నూనె? 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్? 1 టేబుల్ స్పూన్ నిమ్మ రసంఅనుసరించు విధానం :? అన్ని పదార్థాలను ఒక గిన్నెలోనికి తీసుకుని, వాటిని మిశ్రమంగా కలపండి.? బ్రష్ ఉపయోగించి మీ ముఖం మరియు మెడ మీద అప్లై చేయండి.? 20 నిమిషాలపాటు అలానే గాలికి విడిచిపెట్టండి.? ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ? ఆశించిన ఫలితాలకోసం వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఈ విధానాన్ని పునరావృతం చేయండి.:5. బొప్పాయి, క్యాబేజీ, మరియు రోజ్ వాటర్ :' ఏంజెల్ ఫ్రూట్ ' అని పిలిచే బొప్పాయిలో అనేకరకాల అద్భుతమైన గుణాలతోపాటు, విటమిన్లు మరియు పోషకాలతో లోడ్ చేయబడి ఉంటాయి. క్రమంగా ఫేస్ మాస్కు లేదా ఫేస్ స్క్రబ్స్ రూపంలో సమయోచితంగా ఉపయోగించినప్పుడు మీ చర్మానికి అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పబడుతుంది. డార్క్ స్పాట్స్ మరియు తెల్లమచ్చలను తగ్గించడంతో పాటు, ఇది మీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని కూడా బూస్ట్ చేస్తుంది. తద్వారా మొటిమలు మరియు ఆక్నే సమస్యకు దూరంగా ఉంచుతుంది.కావలసిన పదార్థాలు :? 2 టేబుల్ స్పూన్ల బొప్పాయి గుజ్జు? 1 టేబుల్ స్పూన్ రోజ్ వాటర్? 1 టేబుల్ స్పూన్ క్యాబేజీ జ్యూస్అనుసరించు విధానం :? ఒక గిన్నెలో క్యాబేజీ రసం, రోజ్ వాటర్ తీసుకుని, ఆ రెండింటినీ మిశ్రమంగా కలపండి.? దీనికి కొన్ని బొప్పాయి గుజ్జును జోడించి, అన్ని పదార్థాలను కలిపి మిశ్రమంగా చేయాలి.? దీన్ని మీ ముఖం మీద అప్లై చేసి 20 నిముషాలపాటు అలానే వదిలేయాలి.? చల్లటి నీటితో కడిగి, తువాలుతో తడిని తొలగించండి.? కోరుకున్న ఫలితాల కోసం వారానికి ఒకసారి ఇలా పునరావృతం చేయండి. 6. కలబంద, బియ్యంపిండి, మరియు టీట్రీ ఆయిల్ :కలబంద, చర్మంమీది చారలను మరియు ముడుతలను తగ్గించడానికి సహాయపడగలిగే ఉత్తమ సహజసిద్ధమైన పదార్థాలలో ఒకటిగా ఉంటుంది. అందువలన వృద్ధాప్య సంకేతాలను నిరోధించడంలో ఉత్తమంగా సహాయపడుతుందని సూచించబడుతుంది. ఇది మీ చర్మానికి తేమను మరియు పోషణను అందివ్వడంతో పాటుగా, సన్ బర్న్, టాన్, మరియు స్ట్రెచ్ మార్క్స్ చికిత్సలో కూడా సహాయపడుతుంది. క్రమంగా అలోవేర, బియ్యంపిండి, మరియు టీట్రీ ఆయిల్ ను ఉపయోగించి ఫేస్ మాస్క్ కూడా తయారుచేసుకోవచ్చు - ఇవన్నీ మీ చర్మానికి ప్రయోజనకరంగా ఉండి, అనేక చర్మ సంబంధ పరిస్థితులకు చికిత్స చేయడంలో సహాయపడతాయి.

# మేకప్ అవసరంలేకుండా రేడియంట్ స్కిన్ పొందే గ్రాండ్ మదర్ చిట్కాలు...



అందం విషయంలో ఏ ఒక్కరూ రాజీ పడరు. ఆనాటి కాలం నుండి ఈ నాటి వరకూ ఏ ఒక్కరూ రాజీ పడరు. ఆ విషయం అమ్మమ్మల ఫోటోలను చూసినప్పుడు తెలుస్తుంది. ఆ కాలంలోనే వారు చాలా బ్యూటిఫుల్ గా...గ్లామరస్ గా, సాఫ్ట్ అండ్ రేడియంట్ స్కిన్ కలిగి ఉంటారు. ఆ క్లియర్ నెస్ వారి ఫోటోలను చూసే చెప్పేయవచ్చు. ఎలాంటి బ్యూటీ క్రీములు మరియు మేకప్ ప్రొడక్ట్స్ ఉపయోగించకుండానే వారికి అంత అందం ఎలా సొంతమైంది.ఈ కాలంలో వారి చర్మ సంరక్షణకు లేదా చర్మ అందాన్ని మెరుగుపరచుకోవడానికి ఏవిధమైన కాస్మోటిక్స్, సర్జరీస్, మేకప్ సామాగ్రి, స్కిన్ ప్రొడక్ట్స్ వంటివి ఏవి లేవు . అయినా వారు అంత అందంగా కనబడుటకు కారణం ఏంటని ఆశ్చర్యం కలిగించవచ్చు. అందులో ఆశ్చర్య పడాల్సిన పనిలేదు ఆనాటి కాలంలోని వారు ఎక్కువగా నేచురల్ పదార్థాల మీద మరియు హెర్బల్ ప్రొడక్ట్స్ మీద ఆధారపడే వారు . నేచురల్ పదార్థాలతోనే చర్మం మరియు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకొనే వారు. అటువంటి నేచురల్ పదార్థాలు మన వంటగదిలోనో లేదా పెరట్లోనో ఉంటాయన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. మన వంటగదిలో ఉండే నేచురల్ పదార్థాలే స్కిన్ హెల్త్ కు గ్రేట్ బ్యూటీ ప్రొడక్ట్స్ . ఈ నేచురల్ రెమెడీస్ ను మనం ఇంట్లోనే చాలా ఎఫెక్టివ్ గా తయారుచేసుకోవచ్చు . వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. మార్కెట్లో ఉండే వివిధ రకాల కెమికల్ ప్రొడక్ట్స్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ చాలా ఉన్నాయి. నీమ్ ఆయిల్ (వేపనూనె) మరియు నిమ్మరసం కాంబినేషన్ లో అనేక బ్యూటీ ప్రయోజనాలున్నాయన్న విషయం మీకు తెలుసా...? ఒక టీస్పూన్ వేపనూనె రెండు చెంచాల నిమ్మరసం మిక్స్ చేసి చర్మానికి లేపనంగా అప్లై చేయాలి. 15 నిముషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడిగేసుకోవాలి. ఈ నీమ్ ఫేషియల్ చిట్కాలను రెగ్యులర్ గా ఉపయోగిస్తుంటే..మీరు అతి కొద్ది రోజుల్లోనే మీ స్కిన్ లో పాజిటివ్ రిజల్ట్ ను గమనిస్తారు ..అవేంటో తెలుసుకోవాలంటే ఈ క్రింది స్లైడ్ క్లిక్ మనిపించాల్సిందే... 1. మొటిమలను నివారిస్తుంది:నీమ్ ఆయిల్ మరియు నిమ్మరసం రెండు మిక్స్ చేయడం వల్ల వీటిలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నివారిస్తుంది . దాంతో చర్మంలో మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. 2. యాంటీ ఏజింగ్ ఎఫెక్ట్స్ కలిగి ఉంటాయి:వేపనూనె మరియు నిమ్మరసం రెండూ కాంబినేషన్ కు కొద్దిగా తేనె మిక్స్ చేయాలి. ఈ కాంబినేసన్ చర్మంలోని కొల్లాజెన్ ను నివారిస్తుంది . ఏజింగ్ లక్షణాలను తగ్గిస్తుంది. ముడుతలు, ఫైన్ లైన్స్ కనబడకుండా చేస్తుంది. 3.స్కిన్ టోన్ మార్చుతుంది:నీమ్ ఆయిల్ మరియు నిమ్మరసం కాంబినేషన్ ఒక బ్లీచింగ్ ఏజెంట్ గా పనిచేస్తుంది. ఇది చర్మం మీద గ్రేట్ గా పనిచేస్తుంది . దాంతో స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . ఈ మిశ్రమం ఏజ్ స్పాట్ లక్షణాలను తగ్గిస్తుంది . స్కిన్ పిగ్మెంటేషన్ నివారించడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. 4. దురద తగ్గిస్తుంది:వేపనూనె మరియు నిమ్మరసం రెండింటి మిశ్రమం యాంటీసెప్టిక్ గా పనిచేస్తుంది. ఇది మైనర్ బర్న్స్, రాషెస్ మరియు దురద వంటి లక్షణాలను నివారిస్తుంది. 5. నేచురల్ స్కిన్ టోనర్ గా పనిచేస్తుంది:నీమ్ అండ్ లెమన్ కాంబినేషన్ నేచురల్ స్కిన్ టోనర్ గా పనిచేస్తుంది. ఇది చర్మ రంధ్రాలను తగ్గించడానికి , స్కిన్ ఎలాసిటి పెంచడానికి సహాయపడుతుంది . దాంతో చర్మం చూడటానికి మరింత స్మూత్ గా బెటర్ గా కనబడుతుంది. 6. స్కిన్ క్లెన్సర్:ఈ రెండింటి మిశ్రమంలోని నేచురల్ సామర్థ్యం వల్ల చర్మ రంధ్రాలను తెరచుకొనేలా చేసి మలినాలను తగ్గిస్తుంది. మరియు చర్మ రంధ్రాలను మూసుకొనేలా చేస్తుంది. ఇది డీప్ గా చర్మ రంధ్రాలను శుభ్రం చేసి, స్కిన్ క్లియర్ గా , హెల్తీగా కనబడేలా చేస్తుంది. 7.స్కిన్ కండీషన్:ఈ రెండింటి కాంబినేషన్ నూనెతో వివిధ రకాల స్కిన్ ఇన్ఫెక్షన్స్ నివారిస్తుంది, క్రిములు కుట్టడాన్ని నివారిస్తుంది, రింగ్ వార్మ్ , అలర్జీలను, పులిపుర్లను నివారిస్తుంది.

# సన్ బర్న్ చికిత్సకు 10 ఎఫెక్టివ్ అలోవెర రెమెడీస్



కలబంద అనేది గృహ వైద్యానికి సూచించదగిన ఒక అద్భుతమైన పదార్థంగా చెప్పబడుతుంది. అనేకరకాల చర్మ సమస్యలకు అద్భుతంగా పనిచేస్తుంది. కలబంద గుజ్జు ఒక వైవిధ్యమైన పదార్థం, ఇది మన చర్మానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తోంది.మీ చర్మ సంరక్షణలో అలోవేరా చేసే ఉత్తమ ఉపయోగాలలో ఒకటి సన్ బర్న్ సమస్యకు చికిత్స చేయడం. సూర్యరశ్మికి మీ చర్మం ఎక్కువగా బహిర్గతమవడం మూలాన సన్ బర్న్ సమస్య తలెత్తుతుంది. సన్ బర్న్ అనేది అత్యంత బాధాకరమైన సమస్య, మరియు ఇది ముఖాన్ని ఎర్రగా మారుస్తూ, వాపుతో కూడుకుని చికాకును కలిగిస్తుంటుంది.సన్ బర్న్ చికిత్సకు రసాయనాలు జోడించని హోం రెమెడీస్ అన్ని విధాలుగా సురక్షితమైనవిగా చెప్పబడుతుంది. కలబంద గుజ్జును నేరుగా కానీ, లేదా ఏదేని ఇతర సహజ పదార్థాలతో కలిపి వినియోగించడం ద్వారా, సన్ బర్న్ తో కూడిన నొప్పి మరియు అసౌకర్యం నుండి ఉపశమనాన్ని పొందవచ్చునని సౌందర్య నిపుణుల సూచనగా ఉంటుంది. పైగా కలబంద ఎటువంటి చర్మతత్వానికైనా సరిపోయేలా, ఎటువంటి దుష్ప్రభావాలు లేనిదిగా ఉంటుంది. కావున ఎటువంటి సంకోచమూ లేకుండా ఎవరైనా అనుసరించవచ్చునని సూచించబడుతుంది.సన్ బర్న్ నుండి ఉపశమనానికి కలబందనే ఎందుకు ఉపయోగించాలి ?కలబంద గుజ్జు శోథ నిరోధక గుణాలను కలిగి ఉంటుంది. ఇది వాపు మరియు చికాకును కలిగించే చర్మానికి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాకుండా యాంటీ సెప్టిక్ మరియు అనాల్జెసిక్ గుణాలను కలిగి ఉండి, మీ చర్మాన్ని సమస్య నుండి దూరం చేస్తూ, నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. కలబంద గుజ్జు చర్మానికి లోతుగా తేమను అందించి, చర్మ స్థితిస్థాపకతను పెంచుతుంది. క్రమంగా స్కిన్ టోన్ మెరుగుపరుస్తుంది. పైగా దీనితో పాటు జతచేసే ఇతర పదార్థాలైన పసుపు, రోజ్ వాటర్, చందనం, పెరుగు, శెనగ పిండి వంటి పదార్థాలు కూడా కలబంద వలెనే ఎటువంటి దుష్ప్రభావాలు లేనివిగా ఉంటూ ఉత్తమ ప్రయోజనాలను అందివ్వగలవు.సన్ బర్న్ కు చికిత్స చేయడానికి కలబందను ఉపయోగించే ఉత్తమ మార్గాల గురించిన మరిన్ని వివరాలను ఇప్పుడు చూద్దాం.సన్ బర్న్ చికిత్సకు కలబందతో కూడిన రెమెడీస్ :1. కలబంద గుజ్జుతో మసాజ్ :కలబంద యొక్క ఉపశమన తత్వాలు, మరియు శీతలీకరణ ప్రభావం, మిమ్మల్ని సన్ బర్న్ అసౌకర్యం నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది.కావలసిన పదార్థాలు :? కలబంద గుజ్జు (అవసరమైనంత). ఉపయోగించు విధానం :? మీ వేలికొనలపై కొంత కలబంద గుజ్జును తీసుకోండి.? ప్రభావిత ప్రాంతం మీద సమపాళ్ళలో అప్లై చేసి, కొన్ని సెకన్ల పాటు మృదువుగా మర్దన చేయాలి.? తరువాత కాసేపు అలాగే గాలికి ఆరనివ్వండి.? ఈ సమయంలో ఆ కలబంద గుజ్జు చర్మంలోనికి శోషించుకోబడుతుంది.? కాసేపటి తరువాత, చల్లటి నీటిని ఉపయోగించి శుభ్రం చేయండి.? కమిలిన చర్మాన్ని మృదువుగా చేయడం కొరకు రోజులో పలుసార్లు ఈ రెమెడీని పునరావృతం చేయండి. 2. కలబంద, పెరుగు మరియు శెనగపిండిశెనగపిండి చర్మాన్ని శుభ్రపరుస్తుంది, పెరుగు చిరాకు నుండి ఉపశమనం కలిగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మరియు దీనిలో ఉండే లాక్టిక్ యాసిడ్ వృద్ధాప్య చాయలను తగ్గించడంలో సహాయం చేయగలదు.కావలసిన పదాంర్థాలు :? 2 టేబుల్ స్పూన్ల కలబం ద గుజ్జు.? 1 టేబుల్ స్పూన్ తాజా పెరుగు.? 2 టేబుల్ స్పూన్ల శెనగపిండి.ఉపయోగించు విధానం :? కలబంద గుజ్జును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. దీనికి పెరుగు మరియు శెనగపిండిని జోడించి, మిశ్రమంలా తయారుచేయడానికి అన్నింటిని బాగా కలపండి.? ప్రభావిత ప్రాంతాన్ని శుభ్రంగా కడిగి, తడిని తొలగించండి.?? 10 నుండి 15 నిమిషాల పాటు అలానే గాలికి ఆరనివ్వండి.? చల్లటి నీటిని ఉపయోగించి దానిని శుభ్రం చేయండి.? ఆశించిన ఫలితాల కోసం రోజుకొకసారి ఈ పద్ధతిని పునరావృతం చేయండి. 3. కలబంద మరియు గుడ్డు :గుడ్డులో ఉండే ల్యూటెన్లు, హానికరమైన UV కిరణాల మూలంగా కలిగే వాపును తగ్గించడంలో సహాయం చేస్తాయి. తద్వారా సన్ బర్న్ మూలంగా కమిలిన చర్మానికి ఉపశమనం అందిస్తుంది.కావలసిన పదార్థాలు : 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు.? 1 గుడ్డు తెల్లసొన. ఉపయోగించు విధానం :? ఒక గిన్నెలో గుడ్డుసొన తీసుకుని, దానిని బాగా కలపండి.? దానిలోనికి కలబంద గుజ్జును చేర్చుకుని మిశ్రమంగా చేయండి.? ప్రభావిత ప్రాంతంపై వాద ఈ మిశ్రమాన్ని నలుదిక్కులా విస్తరించునట్లు అప్లై చేయండి.

# తలస్నానం చేసిన తర్వాత 8 చేయాల్సినవి, చేయకూడని పనులు!

జుట్టుకు తలస్నానం చేయడమనేది మన జీవితాల్లోనే, ఒక అనివార్యమైన అంశంగా చెప్పబడుతుంది. తలస్నానం వలన రిఫ్రెష్నెస్, తోడై పునరుత్తేజం కలుగుతుంది. మరియు మనం రెండవ ఆలోచన లేకుండా అనుసరించే హెయిర్ వాష్ రొటీన్ పనులు కొన్ని అదనంగా ఉంటాయి. వీటిలో కొన్ని అసంబద్ధమైనవి కూడా ఉన్నాయి.మనకు అనుభవ0లేని విషయమేమిట0టే, మన0 తరచుగా చేసే ఈ రొటీన్ పనులలో కొన్నిటి మూలంగా మన జుట్టు తీవ్రంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. మన జుట్టు దుమ్ము బారిన పడుతూ ఉంటుంది. క్రమంగా జుట్టును శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మరియు దృఢంగా ఉంచడానికి మనం జుట్టును తరచుగా శుభ్రం చేయడం జరుగుతుంటుంది. మరియు అందమైన జుట్టును నిర్వహించడానికి అనేక రకాల గృహ చిట్కాలను కూడా ప్రయత్నిస్తూ ఉంటాం. క్రమంగా కొన్ని సహజసిద్ధమైన ఉత్పత్తుల నుండి, మార్కెట్లో కొనుగోలు చేసే రసాయనిక ఉత్పత్తుల వరకు ఆధారపడుతాము.కానీ ఇవన్నీ ఎంతవరకు సురక్షితం? అంటే, సమాధానం కష్టం. అవునా ? కొన్ని ఉత్పత్తులలోని రసాయనాలు జుట్టు సమస్యలను తీసుకుని వస్తుంటాయి. అంతేకాకుండా, వాటితోపాటుగా మీరు చేసే చిన్న చిన్న పొరపాట్ల మూలంగా కూడా మీ జుట్టు డ్యామేజ్ అయితే, అది ఊహించడానికే కష్టతరంగా ఉంటుంది. అవునా ? అవి జరగకుండా నిరోధించడం కొరకు, ఈరోజు ఈ వ్యాసంలో, మీ తలస్నానం తరువాత, చేయదగిన మరియు చేయకూడని పనుల జాబితాను మేం సంకలనం చేశాం. మరిన్ని వివరాల కొరకు వ్యాసంలో ముందుకు సాగండి.తలస్నానం తర్వాత చేయదగిన పనులు :1. జుట్టు మీది అదనపు నీటిని శోషించుకోవడానికి టీషర్ట్ ఉపయోగించండి :టవల్ సంగతేమిటి, అని మీరు అడగొచ్చు?, కానీ ఫ్రెష్ గా ఉన్న జుట్టు అత్యంత సున్నితంగా ఉంటుంది, క్రమంగా టవల్ జుట్టును ఎక్కువ డ్యామేజ్ చేసే అవకాశం ఉంది. ఒక టవల్ ను జుట్టును డ్రై చేయడానికి వినియోగించడం మూలంగా, ఇది జుట్టు కుదుళ్ళకు హాని కలిగించవచ్చు. మరియు దీర్ఘకాలిక అలవాటు కారణంగా, ఇది పొడిబారిన మరియు పెళుసైన జుట్టుకు దారితీసే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఇది జుట్టు విరిగిపోవడం లేదా చివరలు చిట్లడం వంటి అవకాశాలను కూడా పెంచుతుంది. క్రమంగా, జరిగిన నష్టాన్నిఅంచనా వేయడం కూడా కష్టంగా ఉండవచ్చు.వీటన్నిటినీ నివారించడం కొరకు, మీ జుట్టు నుండి అదనపు నీటిని తొలగించడానికి మరియు పొడిగా చేయడానికి ఒక పాత టీ-షర్టు వినియోగించడం ఉత్తమంగా సూచించబడుతుంది. ఒక టీ-షర్టు మీ జుట్టు మీద అత్యంత సున్నితంగా ఉంటుంది మరియు ఒక టవల్ చేసినట్లు, మీ జుట్టుకు నష్టం చేయదు. కావున, ఈసారి మీరు తలస్నానం చేసినప్పుడు, మీ టవల్ బదులుగా పాత టీషర్ట్ వినియోగించండి. 2. మీ జుట్టుకు మంచి పుష్టికరమైన సీరమ్ అప్లై చేయండి :మీరు మీ జుట్టు నుండి అదనపు నీటిని తొలగించిన తర్వాత, మీరు చేయవలసిన తదుపరి విషయం, మీ జుట్టు మీద ఒక మంచి సీరమ్ అప్లై చేయడంగా ఉంటుంది. ముఖ్యంగా మీరు తలస్నానం చేసిన జుట్టు కొంచం చిక్కుపడుతుంది. కానీ, జుట్టుమీద నీటిని తొలగించిన తర్వాత, సీరమ్ అప్లై చేయడం మూలంగా అది మృదువుగా మారుతుంది. అంతేకాకుండా, మంచి నిగారింపును జోడిస్తుంది. ఒక హెయిర్ సీరమ్ కూడా మీ జుట్టును సులభంగా చిక్కుతీయడానికి సహాయపడుతుందని గుర్తుంచుకోండి. క్రమంగా జుట్టు నష్టానికి గురికాకుండా నిరోధించగలుగుతుంది.కాబట్టి, మీ జుట్టు దాదాపు డ్రై అయిన తర్వాత, మీ అరచేతి మీద కొద్ది పరిమాణంలో సీరమ్ తీసుకుని, మీ అరచేతులను రెండింటినీ కలిపి రుద్దండి. క్రమంగా మీ జుట్టు ముందు భాగం నుండి బ్రష్ చేయడం మొదలుపెట్టి, సున్నితంగా మిగిలిన వెంట్రుకల మీద కూడా మృదువుగా రాయాలి.కానీ, సీరమ్ ఎక్కువ ఉపయోగించకండి. ఎందుకంటే ఎక్కువగా సీరం వినియోగించడం మూలంగా, మీ జుట్టు జిడ్డుగా కనిపించేలా చేస్తుంది. హెయిర్ సీరం సూపర్ మార్కెట్లలో కూడా విరివిగా దొరుకుతుంది.!3. మీ జుట్టు ద్వారా వేళ్లను పోనిచ్చి, చిక్కును తొలగించండి :మీ తడి జుట్టును మీరు మామూలు దువ్వెనను ఉపయోగించి దువ్వుతున్నారా ? అయితే, ఈ పనిని మీరు తక్షణమే ఆపండి. ఇది మీ జుట్టుకు అత్యంత హానికరంగా చెప్పబడుతుంది. మీరు మీ వేళ్ళతో చెయ్యవలసిన పనిని, మీ దువ్వెన చేయకూడదు. కానీ మీ చేతి వేళ్లను మీ జుట్టు చిక్కును తొలగించడానికి, దువ్వడానికి వినియోగించండి. మనం ఇంతకు ముందు చెప్పుకున్నట్లు, అప్పుడే తలస్నానం చేసిన జుట్టు అత్యంత సున్నితమైనదిగా, మరియు విరిగిపోయే అవకాశం ఎక్కువగా ఉండేలా ఉంటుంది. అంతేకాకుండా జుట్టు నష్టానికి అనువుగా ఉంటుంది. కావున, అలా జరగకుండా ఉండాలంటే దువ్వెనను నివారించడం ఉత్తమం. పూర్తిగా జుట్టు ఆరిన తర్వాత, దువ్వెనతో దువ్వుకోవచ్చు. 4. జుట్టును గాలికి ఆరనివ్వాలి :మీరు మీ జుట్టు చిక్కును తీసిన తర్వాత, కొద్దిసేపు గాలికి ఆరనివ్వండి. జుట్టు దానికదే గాలికి పొడిగా ఆరేలా ఉండాలి. ఇది, మీ జుట్టును ఆరబెట్టుకోవడానికి ఉత్తమమైన మార్గంగా సూచించబడుతుంది. అలా చేయడం మూలంగా, మీ జుట్టు పూర్తిగా డ్రై అయ్యే సమయానికి, తేమతో కూడుకుని, మృదువుగా మరియు తక్కువ చిక్కును కలిగి కనిపిస్తుంది.తలస్నానం తర్వాత చేయకూడని పనులు :1. జుట్టును గట్టిగా రుద్దకూడదు :తలస్నానం చేసిన తర్వాత మీ జుట్టును బాగా రుద్దడమనేది, బ్యాడ్ ఐడియా. ఇది మీ జుట్టుకు తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగించగలదు. మీరు మీ జుట్టుకు తలస్నానం పూర్తి చేసిన తరువాత, మీ జుట్టులో అధికంగా ఉన్న నీటిని పిండి, తరువాత మీ టీషర్టును మృదువుగా జుట్టుకు చుట్టి ఉంచండి.





# సినిమా



## సిద్ధు 'తెలుసు కదా'.. 4 రోజుల్లో ఎంత రాబట్టిందంటే?


: దీపావళి ఫెస్టివల్ కానుకగా ఆడియన్స్ ముందుకు తెలుసు కదా మూవీ రీసెంట్ గా వచ్చిన సంగతి తెలిసిందే. రొమాంటిక్, మ్యూజికల్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఆ సినిమాలో టాలీవుడ్ యంగ్ హీరో, స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ లీడ్ రోల్ పోషించారు. కేజీఎఫ్ శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా సినిమాలో యాక్ట్ చేశారు. శ్రీనివాస్ రెడ్డి, హర్ష చెముడు కీలక పాత్రల్లో కనిపించగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందించారు. ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన తెలుసు కదా మూవీతో దర్శకురాలిగా మారగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మించారు. అక్టోబర్ 17వ తేదీన ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేశారు. ఇప్పుడు నాలుగు రోజులకు గాను వసూళ్ల లెక్కలను మేకర్స్ తాజాగా రివీల్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా 16.3 కోట్ల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తెలుసు కదా మూవీ హవా చూపిస్తుందని, పెద్ద స్క్రీన్లపై ప్రత్యేకమైన ప్రేమకథను మిస్ అవ్వకండంటూ కోరుతూ పోస్టర్ రిలీజ్ చేశారు. అయితే మేకర్స్ చెప్పినట్లు తెలుసు కదా మూవీ ప్రత్యేకమైన స్టోరీ. కానీ చాలా మంది ఆడియన్స్ ను కన్ఫ్యూజ్ చేసింది. కథకు కనెక్ట్ అయిన వాళ్లకు మాత్రం సినిమా బాగా మెప్పించింది. యూత్ ను అలరించింది. దీంతో సినిమా మిక్స్ డ్ మౌత్ టాక్ అందుకుంది. మల్టీ లేయర్ నారేటివ్ వల్ల అందరికీ మూవీ కనెక్ట్ కాలేకపోయింది!మూవీలో సిద్ధూ ఓ అనాథ పాత్రలో వరుణ్ గా కనిపిస్తారు. తనకంటూ ఓ ఫ్యామిలీ కావాలని కోరుకునే ఆయన.. కాలేజీ





రోజుల్లోనే రాగ (శ్రీనిధి శెట్టి)తో లవ్ లో పడతారు. అంతే కాదు ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటారు. కానీ అది కుదరదు. రాగ అతడిని పెళ్లి చేసుకునేందుకు ఓకే చెప్పదు. ఆ తర్వాత పెళ్లి చేసుకుందామని సంబంధాలు వెతుకుతాడు. ఆ సమయంలో అంజలి (రాశీ ఖన్నా)తో మనసు కలవడంతో మ్యారేజ్ చేసుకుంటారు. పిల్లలు కందామంటే ఓ సమస్య వస్తుంది. రాగ మళ్లీ వరుణ్ లైఫ్ లోకి వస్తుంది. అసలేంటి ఆ సమస్య? రాగ ఎందుకు మళ్లీ వచ్చింది? ముందుకు ఎందుకు వదిలేసింది? ఆమె వల్ల అంజలి, వరుణ్ మధ్య ఏం జరిగింది? చివరకు ఏమైంది? అనేది మూవీ. మరి మీరు తెలుసు కదా చూశారా?

## అఫిషియల్... రష్మిక సినిమాలో పుష్ప స్టార్

పుష్ప సినిమాలో కీలక పాత్రలో నటించిన స్టార్ నటుడు తారక్ పొన్నప్ప మరో క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం అయ్యాడు. ఈ మధ్య కాలంలో ఈయన విలనిజంకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అందుకే కన్నడ సినిమాలతో పాటు తెలుగులో వరుస ఆఫర్లను దక్కించుకుంటున్నాడు. కేజీఎఫ్ సినిమాతో నటుడిగా గుర్తింపు దక్కించుకున్న పొన్నప్ప నుంచి ముందు ముందు మరిన్ని సినిమాలు రాబోతున్నాయి. దీపావళి సందర్భంగా తాను నటించబోతున్న కొత్త సినిమాను పొన్నప్ప అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది పొన్నప్ప నటించబోతున్న క్రేజీ ప్రాజెక్ట్‌గా చెప్పుకోవచ్చు. ప్రస్తుతానికి ఈ సినిమా గురించి షూటింగ్ అప్‌డేట్ లేదు, కానీ తాను సినిమాలో నటిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించడం ద్వారా పొన్నప్ప అందరి దృష్టిని ఆకర్షించాడు. రష్మిక మందన్న హీరోయిన్‌గా మైసా... రష్మిక మందన్న హీరోయిన్‌గా రవీంద్ర పుల్లె దర్శకత్వంలో రూపొందుతున్న మైసా సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచి అంచనాలు పెరుగుతూ వచ్చాయి. మైసా లో రష్మిక లుక్‌కి అంతా కూడా ఫిదా అయ్యారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని, త్వరలోనే సినిమాను ముగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో చాలా స్పీడ్‌గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కేవలం తెలుగు, హిందీ అని కాకుండా అన్ని భాషల్లోనూ ఈ సినిమా విడుదల కాబోతుంది. రష్మిక మందన్న నటిస్తున్న ఈ లేడీ ఓరియంటెడ్ యాక్షన్ థ్రిల్లర్‌ను పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల చేయబోతున్నారు. అలాంటి పాన్ ఇండియా మూవీ లో రష్మిక మందనతో పాటు తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో నటించడం ద్వారా కెరీర్ కి మంచి ఊపు దక్కినట్లు అవుతుందని ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.తారక్ పొన్నప్ప ముఖ్య పాత్రలో.. దేవర సినిమాలో తన నటనతో ఆకట్టుకున్న తారక్ పొన్నప్ప సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాడని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఆయన విలన్‌గానే కాకుండా లీడ్ రోల్స్ లోనూ నటించేందుకు ఆఫర్లు వచ్చాయట. కానీ ఈ నటుడు కథల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్న కారణంగా ఆ సినిమాలను చేయలేదని



తెలుస్తోంది. ఇప్పుడు రష్మిక మందన్న మైసా సినిమాలో నటించడం వల్ల తన స్టార్‌డంను ఈ నటుడు మరింతగా పెంచుకోవడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అన్‌ఫార్ములా ఫిల్మ్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. మరిన్ని సినిమా ఆఫర్లు ఈ సినిమా తర్వాత వస్తాయనే ధీమాను ఈ నటుడు సన్నిహితుల వద్ద చెబుతున్నాడని తెలుస్తోంది. రష్మిక థామా సినిమా నేడే విడుదల రష్మిక మందన్న నేడు థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. సినిమాకు పాజిటివ్ రివ్యూలు వచ్చి, భారీ వసూళ్లు నమోదు అవుతే వెంటనే మైసా సినిమా పూర్తి చేసి వచ్చే ఏడాది సమ్మర్ వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రష్మిక మందన్న పాన్ ఇండియా రేంజ్‌లో మరింత స్టార్‌డం దక్కించుకునే విధంగా ఈ సినిమా ఫలితం ఉంటుంది అని ఆమె అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి నటనతో రష్మిక తన సినిమా సినిమాకు స్థాయిని పెంచుకుంటుంది. కనుక మైసా సినిమా ఆమెకు మరో మైల్‌స్టోన్ మూవీగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే నిజం అయితే నటుడు తారక్ పొన్నప్ప సైతం మంచి ఇమేజ్‌ను మైసాతో దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.



## సీనియర్ల హీరోల రచ్చకు థియేటర్లు దద్దరిల్లాల్సిందే!

ఈ ఇయర్ పండక్కి రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం సినిమా మంచి బ్లాక్ బస్టర్ అవడమే కాకుండా వెంకటేష్ కెరీర్లోనే హయ్యెస్ట్ కలెక్షన్స్ సాధించిన సినిమాగా నిలిచింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం భారీ హిట్ అయిన నేపథ్యంలో మంచి జోష్ లో ఉన్నారు వెంకీ. ఆ సక్సెస్ ను జాగ్రత్తగా కాపాడుకోవాలని డిసైడ్ అయిన వెంకీ, తన నెక్స్ట్ మూవీని త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. కీలక పాత్రలో వెంకటేష్ ఆల్రెడీ త్రివిక్రమ్ తో సినిమాను స్టార్ట్ చేసిన వెంకటేష్, ఆ సినిమాతో పాటూ మరో సినిమాలో కూడా నటిస్తున్నారు. అయితే ఆ సినిమాలో వెంకీ హీరో కాదు, అలాగని గెస్ట్ రోల్ కూడా కాదు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మన శంకరవరప్రసాద్ గారు మూవీలో




వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారని ఎప్పటినుంచో వార్తలొస్తున్నాయి. చిరుతో జాయిన్ అయిన వెంకీ మన శంకరవరప్రసాద్ గారు మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, మధ్యలో దీపావళి సందర్భంగా కొంత బ్రేక్ వచ్చింది. ఇప్పుడు దీపావళి తర్వాత తిరిగి షూటింగ్ మొదలవగా, ఇవాళ(అక్టోబర్ 21) వెంకీ ఈ మూవీ షూటింగ్‌లో జాయిన్ అయినట్టు తెలుస్తోంది. సినిమాలోని వెంకటేష్ కు సంబంధించిన సీన్స్ మరియు ఓ సాంగ్ ను కూడా ఒకే షెడ్యూల్ లో పూర్తి చేయనున్నారట డైరెక్టర్ అనిల్. చిరూ, వెంకీ కలిసి మొదటిసారి.. కాగా మన శంకరవరప్రసాద్ గారు మూవీలో వెంకటేష్ క్యారెక్టర్ సినిమా సెకండాఫ్ లో కనిపించనున్నారని తెలుస్తోంది. అనిల్ రావిపూడి డిజైన్ చేసిన క్యారెక్టర్ నచ్చడంతో వెంకటేష్ వెంటనే ఈ సినిమాలో నటించడానికి ఒప్పుకోగా, ఈ పాత్ర చేసినందుకు వెంకటేష్ కు సాలిడ్ రెమ్యూనరేషన్ కూడా ఇస్తున్నారు. చిరూ, వెంకీ కలిసి మొదటిసారి ఓ సినిమాలో నటిస్తుండటం, దానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తుండటంతో ఈ మూవీపై అందరికీ భారీ అంచనాలు నెలకొన్నాయి. మామూలుగానే అనిల్ రావిపూడి సినిమా అంటే థియేటర్లలో ఆడియన్స్ రచ్చ చేయడం ఖాయం. అలాంటిది ఇప్పుడు చిరూ, వెంకీ కలిసి ఒకేసారి స్క్రీన్ పై కనిపిస్తే ఇక ఆడియన్స్ రచ్చను తట్టుకోవడం కష్టమేనని చెప్పొచ్చు. చిరూ సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## భార్యతో కలిసి తొలి దీపావళి జరుపుకున్న చైతూ.. ఫోటోలు వైరల్!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలోకి కింగ్ నాగార్జున వారసుడిగా అడుగుపెట్టారు నాగచైతన్య. హిట్ ఫ్లాప్ తో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేస్తున్నారు. కానీ తండ్రికి తగ్గ స్టార్ స్టేటస్ అయితే లభించలేదు అని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా సినిమాల సంగతి పక్కన పెడితే.. వ్యక్తిగతంగా పలుమార్లు వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ప్రముఖ హీరోయిన్ సమంతను ప్రేమించి మరీ పెళ్లి చేసుకున్న ఈమె.. పెళ్లయిన నాలుగేళ్లకే విడాకులు ఇచ్చి ఆమెకు దూరం అయ్యారు. 2021లో విడాకులు తీసుకోగా.. 2022లో శోభితతో ఒక రెస్టారెంట్లో కనిపించి అనుమానాలకు ఆజ్యం పోశారు. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య ఏదో ఉందనే వార్తలు రాగా గత ఏడాది నిశ్చితార్థం చేసుకొని అందరిని ఆశ్చర్యపరిచారు. ఇక అదే ఏడాది నవంబర్లో అన్నపూర్ణ స్టూడియోలో కుటుంబ సభ్యులు ,సన్నిహితుల మధ్య శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు నాగచైతన్య. ఇదిలా ఉండగా వివాహం జరిగిన తర్వాత శోభితతో పలు ఈవెంట్లకు, సినిమా ఫంక్షన్లకు, పెళ్లిళ్లకు హాజరవుతూ తెగ సందడి చేస్తున్నాడు నాగ చైతన్య. అందులో భాగంగానే తాజాగా భార్యతో కలిసి తొలి దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు తెలుస్తోంది. భార్యతో కలిసి తొలి దీపావళి పండుగ అంటూ కొన్ని ఫోటోలను సోషల్ మీడియా ద్వారా కూడా షేర్ చేసుకున్నారు. ఇందులో కుర్తీలో చాలా అందంగా ముస్తాబైన నాగచైతన్య.. అటు శోభిత కూడా పర్పుల్ డ్రెస్ లో మరింత అందంగా కనిపించింది. వీరిద్దరూ తమ ఇంట తొలి దీపావళి పండుగను జరుపుకున్నారు. అందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అభిమానులు లవ్ ఎమోజీలతో కామెంట్ చేస్తున్నారు. నాగచైతన్య సినిమాల విషయానికొస్తే.. తండేల్



సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నాగచైతన్య.. ఇప్పుడు కార్తీక్ దండు దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఎన్సీ 24 అనే వర్కింగ్ టైటిల్ తో రాబోతున్న ఈ చిత్రం పాన్ ఇండియా పౌరాణిక థ్రిల్లర్ గా రాబోతున్నట్లు సమాచారం. ఇందులో స్పర్శ్ శ్రీనివాస కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. శోభిత ధూళిపాల విషయానికి వస్తే.. పేరుకే తెలుగమ్మాయి అయినప్పటికీ బాలీవుడ్ పరిశ్రమ ఈమెను బాగా ఆదరించింది. అక్కడే పలు చిత్రాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. పెద్దగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం లేని ఈమె.. ఎప్పుడైతే నాగచైతన్యతో ప్రేమలో పడిందో అప్పటినుంచి టాలీవుడ్ లో టాక్ ఆఫ్ ది టౌన్ ద మారిపోయింది. అప్పటినుంచి శోభిత పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్లోకి వచ్చేసింది. ఇక నాగచైతన్యను పెళ్లి చేసుకున్న తర్వాత ఇప్పుడు తెలుగు ఈవెంట్లలో సందడి చేస్తూ అందరిని అబ్బురపరుస్తోంది. త్వరలోనే తన కొత్త ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం.

విజయ సారథి

గురువారం 23-10-2025

# ప్రజారోగ్య సంరక్షణకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ విభాగం బలోపేతం

**సిబ్బంది కొరతను అధిగమించి సేవలను మరింత విస్తృతం చేస్తాం**

**మీడియాతో శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ ఛైర్మన్ రఘురామ కృష్ణరాజు, సభ్యులు**

**త్వరలోనే విశాఖపట్టణం ప్రాంతీయ లేబొరేటరీని అందుబాటులోకి తెస్తామని వెల్లడి**



విశాఖపట్టణం(విజయసారథి):ప్రజారోగ్య సంరక్షణకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయడానికి శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ కృషి చేస్తుందని ఆ కమిటీ ఛైర్మన్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. విశాఖపట్టణం జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించిన అనంతరం వారంతా వీసీ హాలులో మీడియాతో మాట్లాడారు. అధికారులతో చర్చించిన అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయడంపై సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలను శాసనసభ స్పీకర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) ప్రమాణాలను పెంచేందుకు ఉద్దేశించిన రెండు కీలక అంశాలపై పిటిషన్స్ కమిటీ ఈ రోజు అధికారులతో సుదీర్ఘంగా చర్చించిందని గుర్తు చేశారు. ఫుడ్ సేఫ్టీని బలోపేతం చేసి రాష్ట్ర ర్యాంకు మెరుగు కోసం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని, రాష్ట్ర స్థాయిలో 500 మంది ఉద్యోగులు అవసరమైతే, ప్రస్తుతం కేవలం 25% సిబ్బంది మాత్రమే ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత నాలుగు ల్యాబరేటరీలు ఇంకా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని, వాటిని యుద్ధ ప్రాతిపదికన ఆపరేషన్ లోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. మంచినీరు, పాల ఉత్పత్తుల కల్తీని పరీక్షించేందుకు ల్యాబ్ సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ లో ప్రస్తుతం దేశంలో 29వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని వచ్చే ఏడాది కనీసం 15వ స్థానానికి, ఆపై టాప్ 5 లోకి తీసుకురావాలని కమిటీ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. తక్షణ చర్యల్లో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన వారిని ఈ విభాగంలోకి తీసుకోవడం, ఖాళీల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయడంపై సమావేశంలో చర్చించామన్నారు. రాబోయే వారం పది రోజుల్లో అధికారులు సమర్పించే డీటెయిల్డ్ ప్రపోజల్ ను స్పీకర్‌కు ఇచ్చి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఛైర్మన్ పేర్కొన్నారు.హీమోఫీలియా అనే సమస్యతో బాధపడుతున్న కొద్దిమందికి చికిత్స అందించడంలో ఇబ్బందులు గుర్తించామని, ఈ చికిత్సను డేకేర్లోకి తీసుకురావడం, కేజీహెచ్ లో వసతులను మెరుగుపరచడంపై చర్చ జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటి సుమారు రూ.50వేలలు విలువ చేసే ఆర్.8, ఆర్.9 ఇంజెక్షన్లు, మోనో క్లోనల్ యాంటీబయోటిక్స్ ను ఉచితంగా అందిస్తున్నందున, వాటిని సమర్థవంతంగా నిర్వహించడంపై కేజీహెచ్ సూపరింటెండెంట్, డాక్టర్లతో చర్చించి తగిన ఆదేశాలిచ్చినట్లు ఛైర్మన్ వివరించారు. నవంబర్ మొదటి వారంలో విశాఖపట్నంలో మొట్టమొదటి రీజనల్ ఫుడ్ ల్యాబరేటరీ ప్రారంభం కానుందని, స్టాఫ్ రిక్రూట్‌మెంట్ గురించి కలెక్టర్‌తో మాట్లాడామని, విశాఖపట్నం అంతర్జాతీయ వేదికగా అభివృద్ధి చెందుతున్నందున, ఆ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి పిటిషన్స్ కమిటీ సమావేశాలు విశాఖపట్నంలోనే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆహార కల్తీ నివారణ, ఫుడ్ సేఫ్టీని బలోపేతం చేయడంపై మీడియా వర్గాలు కూడా తమ అమూల్యమైన అభిప్రాయాలను, సూచనలను కమిటీ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కూడా తమ పరిధిలో చర్చించిన అంశాలను మీడియాకు వివరించారు. అనంతరం వారంతా కలిసి ఫుడ్ సేఫ్టీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.సమావేశంలో కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు.

# తుని గురుకుల పాఠశాలలో దారుణం



అమరావతి, అక్టోబర్22: బాలికకు మాయమాటలు చెప్పి పాఠశాల నుంచి బయటకు తీసుకెళ్లి ఓ కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన తుని బాలికల గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఎనిమిదో తరగతి చదువుతున్న మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి స్కూల్ నుంచి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లిన నిందితుడు.. ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. విషయం తెలిసిన బాలిక బంధువులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నారాయణరావు అనే వ్యక్తి.. తరచూ గురుకుల పాఠశాలకు వెళ్లి బాలిక బంధువును అని చెప్పి ఆమెను తీసుకెళ్లేవాడని తెలుస్తోంది. కూడా గురుకుల పాఠశాలకు వచ్చిన నారాయణ... బాలికను ఎవరూ లేని ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఆపై బాలికపై అత్యాచారం చేసేందుకు యత్నించాడు. స్థానికులు గమనించి నిలదీయగా అక్కడి నుంచి పరారయ్యాడు నిందితుడు. విషయం తెలిసిన బాలిక తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ముందు ఆందోళనకు దిగారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఏపీ అందుతున్న కేంద్ర సాయం

**లక్షా 80వేల కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ హబ్ పనులు**

**బీజేపీ ఏపీ అధ్యక్షులు మాధవ్**

అమరావతి, అక్టోబర్22: ఏపీకి కేంద్రం నుంచి లక్షన్నర కోట్ల సాయం అందిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు మాధవ్ తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. లక్షా 80వేల కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ హబ్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. రూ.11,444 కోట్లతో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి నిధులు కేటాయించారని చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ ద్వారా 15 బిలియన్ డాలర్ల ఒక లక్షా 25వేల కోట్లతో విశాఖకు రావడం డబుల్ ఇంజన్ గ్రోత్‌కు ఒక చిహ్నమని పేర్కొన్నారు. విశాఖను గ్లోబల్ గ్రోత్ సెంటర్‌గా మార్చేలా అనేక కంపెనీలు, ఐటీ సంస్థలు వస్తున్నాయని వెల్లడించారు మాధవ్. ప్రధాని మోడీ నేతృత్వంలో ఈ ప్రాజెక్టులన్నీ ముందుకు తీసుకురావడం, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ రావడం వల్ల ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. కర్ణాటక వంటి పక్క రాష్ట్రాలకు కంటగింపుగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు దగా కోరు రాజకీయాలు చేస్తూ.. వారి వైఫల్యాలను వారే బయట పెట్టుకుంటున్నారని విమర్శించారు. కర్ణాటకలో ఫెయిల్ గవర్నమెంట్ ఉంది కాబట్టే.. ఆ పార్టీ తరపున వారు ఆక్రోశం వెలిబుచ్చుతున్నారని వ్యాఖ్యలు చేశారు. మోడీ, చంద్రబాబులు అసాధ్యమైన అంశాన్ని సాధించి.. ప్రపంచ వ్యాప్తంగా ఏపీ గురించి చర్చించుకునేలా చేశారని ఏపీ బీజేపీ చీఫ్ తెలిపారు కృత్రిమ మేధస్సుతో అనేక ప్రయోగాలకు విశాఖ వేదిక కాబోతుందన్నారు. ఎనర్జీ సోర్స్ కింద సోలార్, విండ్, హై ఎనర్జీలను వాడేందుకు గ్రీన్ ఎనర్జీ తయారవుతుందన్నారు. టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాన్ ఫ్యాక్చరింగ్‌లో యువత ప్రతిభకు చైనా తర్వాత ఏపీకే అవకాశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అమెరికాలో ఆంక్షలు ఉండటంతో భారత దేశంలోనే వీరంతా ఉండబోతున్నారని అన్నారు. ఐదేళ్లల్లో ఐదు లక్షల ఉద్యోగాలు యువతకు వస్తాయని ప్రకటించారు. నరేంద్ర మోడీ, రాష్ట్ర ప్రభుత్వం సారథ్యంలో ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. వైజాగ్ – చెన్నై కారిడార్, బెంగుళూరు – చెన్నై కారిడార్, రాయలసీమ వైపు మరో కారిడార్‌లు రాబోతున్నాయని మాధవ్ అన్నారు. డిఫెన్స్ క్రస్టల్స్, అతిపెద్ద రిఫైనరీ, జాతీయ రహదారుల కనెక్టివిటీ అన్ని ప్రాంతాలకు పెరగడం ద్వారా అభివృద్ధి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్ వెహికల్ తయారు చేసే కంపెనీలు, జిందాల్ సంస్థలు, పవర్ హౌస్‌లు ఏపీకి రాబోతున్నాయని.. డబుల్ ఇంజన్ సర్కార్ ఆధ్వర్యంలో రాయలసీమ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మన రాజధాని అమరావతిలో గత ప్రభుత్వంలో అభివృద్ధి ఆగిపోయిందని... అమరావతితో వారంతా ఆటలాడుకుని నాశనం చేశారని మండిపడ్డారు. మోడీ సారథ్యంలో ఇప్పుడు అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయించారన్నారు. అమరావతి నుంచి



అనంతపురం వరకు జాతీయ రహదారుల అనుసంధానం కాబోతున్నాయని తెలిపారు. ఏపీ జీవనాడి పోలవరం నిర్మాణం కోసం కేంద్రం ఐదు వేల కోట్లు కేటాయించిందని అన్నారు. కుడి, ఎడమ కాలువ పనులు పూర్తి చేసి త్వరలోనే ప్రాజెక్టు పూర్తి చేస్తారని వెల్లడించారు. ఏపీని అన్ని విభాగాల్లో అబివృద్ధి చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అడుగులు వేస్తున్నాయన్నారు. ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో.. ప్రతిఒక్కరూ స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశ ఆర్థికాభివృద్ధికి దేశ ప్రజలంతా సహకారం అందించాలని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ కోరారు.

# కడుపు నొప్పితో వెళితే.. డెలివరీ అయింది

అమరావతి, అక్టోబర్22: శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మార్కెట్ వీధికి చెందిన మైనర్ బాలికపై.. ఆమె పెద్దమ్మ కొడుకైన చిరంజీవి అనే వ్యక్తి లైంగిక దాడి చేశాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. సదరు బాలిక తల్లి పనికి వెళ్లిన సమయంలో ఆమెకు మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడు చిరంజీవి. దీంతో మైనర్ బాలిక గర్భవతి అయింది. తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఆమెను.. తల్లి ధర్మవరం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా.. ఆ కాసేపటికే మగబిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన వెంటనే ఆ శిశువు మరణించింది. కాగా, ఈ ఘటనపై పోలీసులు పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలిక నుంచి వాంగ్మూలం నమోదు చేసి.. నిందితుడిని చిరంజీవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఎన్ఐఏ కస్టడీకి అబూబకర్ భార్య సైరాబాను

కడప,అక్టోబర్22: కడప సెంట్రల్ జైలుకు వచ్చిన జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు.. రాయచోటిలో ఇటీవల అరెస్ట్ అయిన ఉగ్రవాది అబూబకర్ సిద్ధికి భార్య సైరా భానును కస్టడీకి తీసుకున్నారు. జులై 1న రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు.. అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీని తమిళనాడు ఐబీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ ఇద్దరు ఉగ్రవాదుల భార్యలనూ అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి కడప జైలుకు తరలించారు. ప్రస్తుతం ఉగ్రవాది అబూబకర్ సిద్ధికి భార్య సైరాబాను, మహమ్మద్ అలీ భార్య షమీం కడప సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే బుధవారం అబూబకర్ సిద్ధికి భార్య సైరాబానును ఎన్ఐఏ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. పీటీ వారెంట్ పై వారం రోజులు పాటు సైరా భానును కస్టడీకి తీసుకుని విచారించనున్నారు. దీని కోసం సైరా బానును ఎన్ఐఏ అధికారులు విజయవాడకు తీసుకెళ్లారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు

**అబద్దాలతో దబాయించడం చంద్రబాబుకు అలవాటు**

**పోస్టర్ రిలీజ్ చేసిన వైకాపా నేత సజ్జల తదితరులు**




అమరావతి,అక్టోబర్22: ఏపీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలకు వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. ఇందులో భాగంగా ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ధర్నాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేతలు పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, అరుణ్ కుమార్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ హయాంలో ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. అబద్దాలు చెప్పి దబాయించడం చంద్రబాబు అలవాటే. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకిస్తున్నారు. వైఎస్ జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేశారు. కోవిడ్ తర్వాత ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి అయ్యాయి. కూటమి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుంది. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ దుర్మార్గ చర్య. దీనిపై ప్రజల్లో కూడా వ్యతిరేకత బాగా పెరిగింది. ప్రభుత్వం వెనక్కు తగ్గే వరకు పోరాటం చేస్తాం. ఇది రాజకీయాల కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే. ఈనెల 28న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిరసన ర్యాలీలు చేస్తాం. ప్రజాస్వామ్య వాదులంతా హాజరు కావాలని కోరుకుంటున్నాం. ఇప్పటికే కోటి సంతకాల సేకరణ ఉధృతంగా జరుగుతోంది. ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్తాం. స్వచ్ఛందంగా ప్రజా సంఘాలు, మేధావులు ఈ పోరాటంలో పాల్గొంటున్నారు.అందులో భాగంగానే ఈనెల 28న అసెంబ్లీ నియోజకవర్గాలలో ర్యాలీలు చేయబోతున్నాం. తర్వాత నవంబర్ 12న జిల్లా కేంద్రాలలో కూడా ర్యాలీలు చేస్తాం. కోటి సంతకాలు పూర్తి చేసుకుని వాటిని నవంబర్ 23న జిల్లాలకు తరలిస్తాం. అనంతరం కేంద్ర కార్యాలయానికి వస్తాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణను ఆపాలి. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యం, వైద్య విద్యను అందించాలన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. అందుకే 17 మెడికల్ కాలేజీలను తీసుకువచ్చారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం జరుగుతాయి. ఒక్కరోజులో ఏ కాలేజీ పూర్తి కాదు. ఎయిమ్స్ లాంటి సంస్థ పూర్తవటానికే తొమ్మిదేళ్లు పట్టింది. పులివెందుల కాలేజీ పూర్తయినా చంద్రబాబు సీట్లు రాకుండా అడ్డుకున్నారు. పాడేరు కాలేజీకి 50 సీట్లు చాలని మిగతావి రాకుండా అడ్డుకున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు చొప్పున నాలుగైదేళ్లు ఖర్చు చేస్తే కాలేజీలన్నీ అందుబాటులోకి వస్తాయి. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని చంద్రబాబు కొత్త భాష్యం చెప్తున్నారు. లాభాల కోసమే ప్రైవేటు వ్యక్తులు మెడికల్ కాలేజీలతో వ్యాపారం చేస్తారు. ఇప్పటికే ఎవరెవరికి ఏ కాలేజీని దోచి పెట్టాలో నిర్ణయం తీసుకున్నారు. ఇక పేద, మధ్య తరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. ఇలాంటి విధ్వంసాన్ని ఏపీలో ఎప్పుడూ చూడలేదు. కానీ, తన మీడియా పవర్‌తో ఎదుటి వారిపై విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు.

# త్వరలో భారత్‌కు మెహుల్ చోక్సీ.. అప్పగింత విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు..!

పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు



తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతి (ఎఖఅ)లోని సెక్షన్లు 120–ః, 201, 409, 420, 477–ం కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది.ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉందదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు.బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది.

# జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం : అల్లం నారాయణ



వార్తా పత్రికల కార్యాలయాలపై భౌతిక దాడులకు ప్రయత్నించడం, జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమైన చర్య అని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతిసాగర్ పేర్కొన్నారు. వరంగల్ జిల్లా నమస్తే తెలంగాణ ఎడిషన్ కార్యాలయంపైకి అధికార పార్టీకి చెందిన వందలాది కార్యకర్తలు వెళ్లి దాడికి ప్రయత్నించారని, అడ్డుకున్న సిబ్బందిని దుర్భాషలాడారని, తాము దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.వార్తల విషయంలో బేధాభిప్రాయాలు ఉన్నప్పుడు న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళ్లాలి తప్ప ఈ రకమైన భౌతిక దాడులకు ప్రయత్నించడం ఎంత మాత్రం సమంజసం కాదని, బావ ప్రకటన స్వేచ్ఛకు ఇది గొడ్డలిపెట్టని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛ హక్కును హరించే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరించదాన్ని వారు తప్పుపట్టారు.దాడికి పరోక్షంగా కారకులైన వారితోపాటు ప్రత్యక్షంగా పాల్గొన్న వారు ఎంతటి వారైనా వాళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రకమైన దాడులకు పూనుకుంటే జర్నలిస్టు సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. జర్నలిస్టు సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రజలకు వాస్తవాలను వివరిస్తాయని చెప్పారు.

# భారీ వర్షాలను నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి

### కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య

తిరుపతి(విజయసారథి):జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అమరావతి నుంచి హోమ్ మంత్రి అనిత అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. జిల్లా కలెక్టరేట్ నుండి ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య డిఆర్ఓ నరసింహులు సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ హోం మంత్రికి వివరిస్తూ.. ఈశాన్య రుతుపవనాల ప్రభావం వలన జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి సూళ్లూరుపేట లో ఎక్కువ శాతం వర్షపాతం నమోదయిందని, తడ, వాకాడు, కోట తీర ప్రాంతంలో కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎప్పటికప్పుడు అక్కడ పరిస్థితిని తెలుసుకోవడం పాటు పునరావాస హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో భారీ వర్షం నేపథ్యంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు రేణిగుంట లో ఎక్కువ వర్షపాతం వలన అక్కడ కొన్ని కాలనీలోనీ లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందని అన్నారు. ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీరు కలుషితం లేకుండా ఎప్పటికప్పుడు వాటర్ టెస్టింగ్ కూడా జరుపుతున్నామని తెలిపారు. ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడుతూ భారీ వర్షం కారణంగా జిల్లాల్లో ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి విద్యుత్తు అంతరాయం లేకుండా సంబంధిత శాఖ వారు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. పీహెచ్సీ సెంటర్లో డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, మెడికల్ క్యాంపులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలోని డ్యాములు నీటి నిల్వ స్థాయిని తెలుసుకుంటూ ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షించాలన్నారు. రేపు కూడా వర్షాలు అధికంగా ఉ ఒడడం వలన జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలలో సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. అనంతరం



కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను పరిశీలించి ఎప్పటికప్పుడు వర్షపాత నమోదు వివరాలను, రిపోర్టులను తెలియజేసేలా ఉండాలని తెలిపారు.

## అండర్ బ్రిడ్జిల వద్ద నీరు నిలవకుండా జాగ్రత్త పడండి

### నగరపాలక సంస్థ కమిషనర్ మరియు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య



తిరుపతి(విజయసారథి):వర్షాల వలన నగరంలోని అండర్ బ్రిడ్జిల్లో వర్షపు నీరు నిలవకుండా తగుచర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ మరియు ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. వర్షాలతో నగరంలోని డి.ఆర్. మహల్, ఆర్.సి.రోడ్డు, బాలాజీ కాలనీ అండర్ బ్రిడ్జిల ను బుధవారం ఉదయం పరిశీలించి అండర్ బ్రిడ్జిల కింద వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు మోటార్లతో పంపింగ్ చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ ఎస్.కె.బాబు, డి.ఈ. మహేష్, ఇంజినీరింగ్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న కర్ణాటక డిప్యూటీ సీఎం



.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, మంత్రి బోసే రాజు, తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి దర్శించుకున్నారు. వారికి శ్రీ మఠం అధికారులు ఐపీ నరసింహమూర్తి, అనంత్ పురాణిక్ స్వాగతం పలికారు. ముందుగా మంచాలమ్మ దేవికి పూజలు చేశారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి రాఘవేంద్ర స్వామి జ్ఞాపికం, శాలువాలతో సత్కరించి ఫలమంత్రాక్షతులు ఇచ్చి ఆశీర్వదించారు.డీఎస్పీ భార్గవి, సీఐ రామాంజులు ఎస్సై విజయ్ కుమార్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తీర్థయాత్ర సౌకర్యాల కేంద్రానికి భూమి పూజ - 5000 మందికి వసతి కల్పన



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే సామాన్య భక్తుల సౌకర్యార్థం తీర్థయాత్రల సౌకర్యాల కేంద్రానికి పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ కర్ణాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, మంత్రి బోసిరాజు, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో సామాన్య భక్తులకు వసతి గృహాల అద్దెలు చెల్లించలేని భక్తుల సౌకర్యార్థం రెండు అంతస్తుల భవంతిని నిర్మించడానికి భూమి పూజ చేశామని తెలిపారు. ఇందులో దాదాపు 5000 మంది వసతి పొందవచ్చు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ మఠం ఏ ఏ ఓ మాధవ శెట్టి, మేనేజర్ వెంకటేష్ జోషి, ఇంజనీర్ సురేష్ కోనాపూర్, అనంత్ పురాని క్, శ్రీ మఠం మీడియా కోఆర్డినేటర్ శ్రీనిధి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ సెక్టార్‌ను అభివృద్ధి చేయండి

### నూతన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వండి

### నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల(విజయసారథి):జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచి, నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, అలాగే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగ అభివృద్ధి ద్వారానే నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. అందుకే నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి స్థాయి సహకారం అందించాలని... వారు పరిశ్రమలు స్థాపించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించి, అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయాలని సూచించారు. ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశ్రమల స్థాపకులతో నేరుగా సమావేశమై, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించకపోతే జిల్లాలో వృద్ధి రేటు తగ్గే ప్రమాదం ఉందని అందుకే ప్రతి అధికారి సక్రమ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ డెస్క్ విధానం ద్వారా అందిన దరఖాస్తులపై సమయానికి అనుమతులు ఇవ్వాలని ఆమె సూచించారు. గత త్రైమాసిక కాలంలో మొత్తం 1,353 పరిశ్రమల దరఖాస్తులు అందగా, వాటిలో 1,278 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయబడ్డాయి, ఇంకా 75 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. పరిశీలనలో ఉన్న వాటిపై పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీస్ తదితర శాఖలు నిర్ణీత గడువులోపు చర్యలు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీల సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి పథకాల కింద జిల్లాలో ఉత్పాదక మరియు సేవా రంగాలకు చెందిన 25 యూనిట్లకు రూ. 210.37 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను



కమిటీ ఆమోదించింది. జిల్లాలో పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి, కొత్త పరిశ్రమలను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# వాయుగుండం నేపథ్యంలో జిల్లాలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలి

### వర్షాల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు(విజయసారథి):వాయుగుండం నేపథ్యంలో జిల్లాలో అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లు,చెరువులు, లోతట్టు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాలను పరిశీలించి, ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా, తగిన నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులు, వంకల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాహన రాకపోకలు నిలిపివేసి, ప్రజలను సురక్షితమైన ప్రత్యామ్నాయ రహదారులపైకి మళ్లించాలని తెలిపారు. విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం అయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



వ్యవసాయ, ఉద్యాన అధికారులు రైతులకు పంట నష్టం జరుగకుండా తగిన సలహాలు అందచేయాలని సూచించారు.జిల్లా కేంద్రంలో, ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రజలను తరలించేందుకు షెల్టర్ లను గుర్తించి, ఆహార పదార్థాలు అందించే విధంగా సిద్ధపడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## పిల్లల భవిష్యత్తు భద్రతకు, ఆర్థిక స్థిరత్వానికీ కోసం పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



.కర్నూలు(విజయసారథి):పిల్లల భవిష్యత్తు భద్రతకు, ఆర్థిక స్థిరత్వం కోసం పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ అనే పథకం కింద 18 సంవత్సరాలు వయస్సు పూర్తి చేసుకున్న 7 మంది పిల్లలకు పోస్ట్ ఆఫీసు సేవింగ్స్ అకౌంట్ పాస్ పుస్తకాలను కలెక్టర్ అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం కింద పిల్లలు స్వతంత్రంగా జీవించడానికి, ఆత్మవిశ్వాసం,ప్రేరణ కోసం సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు.. కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులు చనిపోయి ఆ ఇంటి పిల్లలు చదువులకు దూరం అవుతున్న నేపథ్యంలో, వారికి ఆర్థిక సాయం అందించడానికి భారత ప్రభుత్వం ఈ పథకాన్ని లాంచ్ చేసిందన్నారు.ఈ పథకంలో భాగంగా జిల్లాలో 7 మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ ఖాతాలో కేంద్ర ప్రభుత్వం నుండి 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుండి 10 లక్షల ఎక్స్గ్రేషియా ను ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు.అనంతరం అక్కడే ఉన్న పిల్లలతో కలెక్టర్ మాట్లాడుతూ బాగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద లు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీలోకి చేరిన ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ

కాకినాడ(విజయసారథి):కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ చేతుల మీదుగా కిర్లంపూడి మండలం గోనెడ గ్రామానికి చెందిన ఎంపిటిసి మెంబర్, కిర్లంపూడి మండలం ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు అల్లు శివరామకృష్ణ బుధవారం విజయవాడ బీజేపీ పార్టీ ఆఫీసులోబిజెపి పార్టీలోకి జాయినింగ్ అవడం జరిగిందని మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు తెలిపారు. త్వరలో కిర్లంపూడి మండలంలో భారీ ఎత్తున బిజెపి సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభకు రాష్ట్ర, జిల్లా బిజెపి నాయకులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట ఇంచార్జి దాట్ల కృష్ణ వర్మ , కిర్లంపూడి మండలం బిజెపి అధ్యక్షులు శరకణం రాజబాబు, మరియు పెద్ది శెట్టి సత్తిబాబు, శేఖరమణ పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com